మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 163 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



# తెలంగాణ..ఇకపై ఫ్యూచర్ స్టేట్

## అభివృద్ధికి చిరునామా అర్థంలో రేవంత్ వెల్లడి



**హైదరాబాద్, (ప్రజా మంటలు):**
ఇకపై తెలంగాణను 'ఫ్యూచర్ స్టేట్' అనే ట్యాగ్ లైన్‌తో పిలుద్దామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో ఫ్యూచర్ స్టేట్‌కు తెలంగాణ పర్యాయ పదంగా నిలుస్తుందని చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం.. కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. టెక్ యూనికార్న్ సీఈవోలను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఐటీ యూనికార్న్ ప్రతినిధులను తెలంగాణకు ఆహ్వానించారు. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చదిద్దుకుందామని సీఎం పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త బ్రాండ్ తీసుకొచ్చారు. ఇకపై తెలంగాణను తెలంగాణ..ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కొత్త నినాదాన్ని వీలైనంత త్వరగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇకపై రాష్ట్రానికి ఇదే ట్యాగ్‌లైన్‌గా నిలవనుందన్నారు.తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ముందడుగు వేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసురావడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ఆయన...తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచవ్యాప్తంగా అందరూ త్వరగా గుర్తుంచుకునేలా ట్యాగ్‌లైన్ సూచించారు. ఇకపై తెలంగాణను తెలంగాణ..దిఫ్యూచర్ స్టేట్ గా పిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నాల్గో నగరంలో నిర్మిస్తున్నామని ఇందులో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో లాంటి ప్రాజెక్ట్‌లతో తెలంగాణ రాష్ట్రం భవిష్యత్ పూర్తిగా మారనుందన్న ఆయన...అందుకే దీన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా నామకరణం చేశామన్నారు. మెట్రోసిటీగా ఎదిగిన హైదరాబాద్‌ను మరింత విస్తరిస్తున్నామని...కొత్తగా మరో మహానగరమే నిర్మిస్తున్నామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి.... పెట్టుబడులు పెట్టేందుకు తరలిరావాని కోరారు. అమెరికాలో ఏ నగరానికి ఆనగరం ప్రత్యేకమేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో వివిధ రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ప్రతి రాష్ట్రానికి దాని గుర్తింపు తెలియజేసేలా ఓ సరికొత్త ట్యాగ్‌లైన్ ఉండడాన్ని సీఎం రేవంత్ గమనించారు. అవుటాఫ్ మెనీ.. వన్ అనేది న్యూయార్క్ నినాదం కాగా... టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారని తెలుసుకున్నారు. అలాగే కాలిఫోర్నియాకు యురేకా అనే ట్యాగ్‌లైన్ ఉండడాన్ని గమనించారు. ఇదంతా ఎందుకు అని అక్కడి వారిని సంప్రదించగా.. ఇదే తమ బ్రాండ్

మిగతా 2లో..



# అడోబ్ సీఈవో శంతన్ నారాయణ్‌తో సీఎం భేటీ

## రాష్ట్రంలో ప్రాజెక్టులపై ఆసక్తి

**హైదరాబాద్, (ప్రజా మంటలు):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రఖ్యాత అడోబ్ సిస్టమ్స్ సీఈవో శంతను నారాయణ్‌తో భేటీ అయ్యారు. ఫ్యూచర్ స్టేట్ తెలంగాణకు పెట్టుబడులు లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ప్రస్తుతం కాలిఫోర్నియాలోని పలువురు గ్లోబల్ బిజినెస్ లీడర్లతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. అడోబ్ సీఈవోతో సమావేశంలో సీఎం తోపాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం తలపెట్టిన హైదరాబాద్ 4.0 ఫ్యూచర్ సిటీ నిర్మాణం, యంగ్ ఇండియా స్కిల్స్ యూని వర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు ప్రణాళికలపై శంతను నారాయణ్ ఆసక్తి కనబ రిచారు. రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు అంగీకరించారు. టెక్ విజనరీ శంతను నారాయణ్ ను కలుసుకోవటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# బంగ్లాలో హిందువులపై దాడులపై ఆందోళన

## ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):**
కల్లోలిత బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులు జరుగుతుండంపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో సరిహద్దులో నెలకొన్న పరిస్థితులను సమీక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో భారతీయులు, హిందువులు, ఇతర మైనారిటీల భద్రతను ఈ కమిటీ పర్యవేక్షించనుంది. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఈ కమిటీ నియమించినట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. 'బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని.. భారత్ – బంగ్లాదేశ్ సరిహద్దుపై ప్రస్తుత పరిస్థితిని సమీక్షించడానికి మోదీ ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో ఉన్న భారతీయులు, హిందువులతో పాటు ఇతర మైనారిటీ వర్గాల భద్రతకు సంబంధించి అక్కడి ఉన్నతాధికారు లతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేపడుతుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో దక్షిణ బెంగాల్, త్రిపుర విభాగాల బీఎస్ఎఫ్ ఐజీ స్థాయి అధికారులు, ల్యాండ్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో అట్టుడికిన బంగ్లాదేశ్‌లో ముహమ్మద్ యూనుస్ సారథ్యంలో తాతాక్లిక ప్రభుత్వం ఏర్పాటైన విషయం తెలిసిందే. ప్రధానమంత్రి హోదాకు సమానమైన ముఖ్య సలహాదారుగా వ్యవహరిస్తోన్న యూనుస్.. పౌరుల భద్రతకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. వారిపై దాడుల్ని ఆపడం ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. అయితే, కల్లోలిత దేశంలో హిందువులు సహా మైనారిటీ వర్గాలపై దాడులు జరుగుతుండటం భారత్ సహా పలు దేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

## పొలిట్రిక్స్

జాబ్ క్యాలెండం
పోకుంటే జగడాలకు,
నిరాశ వీడినట్టే
నిరుద్యోగ తమ్ముళ్లకు !

మరి లీకేజీ వీరులపై
నిఘా ఏది సార్,
కోర్టు మెట్లెక్కని
పరీక్ష ఉందా బ్రదర్ ?

\- న్యాలకంటి నారాయణ
9346200066

# రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రండి

## ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపు

## ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, (ప్రజా మంటలు):**
రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఐటీ సంస్థల అసోసియేషన్ ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో ప్రవాసులు భాగస్వామ్యం పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఎన్నో ఏళ్లుగా కష్టపడి చారిత్రాత్మకమైన హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనందరం కలిసి ప్రపంచ స్థాయి నాల్గవ నగరంగా ఫ్యూచర్ సిటీని తయారు చేసుకుంటున్నాం. హైదరాబాద్లో ఇప్పుడు మీరు పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి తప్పకుండా మీ భవిష్యత్తుకు పెట్టుబడిగా ఉపయోగపడుతుంది..' అని స్పష్టం చేశారు. ఈరాబోయే దశాబ్దంలో హైదరాబాద్‌ను పునర్నిర్మించే భారీ వ్యూహంతో తమ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ , మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులను చేపట్టిందని


మిగతా 2లో..

# పాతబస్తీలో రౌడీషీటర్ రియాజ్ దారుణ హత్య



**హైదరాబాద్, (ప్రజా మంటలు):**
బాలాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో కంచన్ బాగ్‌కు చెందిన రియాజ్ అనే రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని దుండగులు బాలాపూర్ ఆర్‌సీఐ రోడ్డులో రియాజ్ ద్విచక్రవాహనాన్ని కారుతో ఢీకొట్టారు. అనంతరం కాల్పులు జరిపి హతమార్చారు. ఘటనా స్థలాన్ని రాచకొండ సీపీ సుధీర్‌బాబు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలిలో పోలీసులు బుల్లెట్‌ను స్వాధీనం చేసుకున్నారు. రియాజ్‌పై బాలాపూర్‌తో పాటు హైదరాబాద్ నగరంలో పలు కేసులున్నాయని సీపీ తెలిపారు. ప్రస్తుతం అతడు మీర్‌పేట్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నట్లు చెప్పారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, దర్యాప్తు కొనసాగుతోందని సీపీ పేర్కొన్నారు.

## ప్రజా నాడి




# జయబచ్చన్‌కు మళ్లీ కోపం వచ్చింది

## జయా అమితాబ్ బచ్చన్‌గా పిలవడంపై అభ్యంతరం

### రాజ్యసబ ఛైర్మన్ తీరుకు నిరసనగా వాకౌట్



**న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):**
రాజ్యసభ ఎంపీ, సమాజ్‌వాదీ పార్టీ నాయకురాలు జయా బచ్చన్ మరోమారు కోపానికి వచ్చారు. తన పేరును పదేపదే జయా అమితాబ్ బచ్చన్‌గా పిలవడంపై అభ్యంతరం తెలిపారు. మహిళలకు సొంతంగా పేర్లు ఉండవా అంటూ ప్రశ్నించారు. ఆమెకు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ మద్దతుగా నిలిచారు. మరోసారి జయా బచ్చన్ పేరును జయా అమితాబ్ బచ్చన్‌గా రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సంబోధించడంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. దీనిపై దన్‌ఖడ్ ఆగ్రహం వ్యక్తంచేస్తూ..నాకు పాఠాలు చెప్పొద్దు అని తీవ్రంగా స్పందించారు. దాంతో ఛైర్మన్ క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేయడంతో సభలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. ఛైర్మన్ వైఖరిని నిరసిస్తూ విపక్షాలు వాకౌట్ చేశాయి. దీనిపై జయ మీడియాతో మాట్లాడారు. ఛైర్మన్ ఉపయోగించిన స్వరాన్ని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా. మేం పాఠశాల విద్యార్థులం కాదు. మాలో కొందరు సీనియర్ సిటిజెన్లు కూడా ఉన్నారు. ప్రతిపక్ష నేత మాట్లాడేందుకు నిల్చున్న సమయంలో ఆయన మాట తీరు బాధించింది. మైక్ కట్ చేశారు. అలా ఎలా ప్రవర్తిస్తారు? మీరు సెలబ్రిటీ అయితే ఏంటి నేను పట్టించుకోనంటూ తీవ్ర పదజాలం వాడుతుంటారు. ఆయన పట్టించుకోవాలని నేను అడగడం లేదు. ఐదోసారి నేను రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నా. నాకు తెలీదా ఏం మాట్లాడాలో..? ఇలాంటి ప్రవర్తన గతంలో ఎన్నడూ చూడలేదు. దీనిపై క్షమాపణలు చెప్పాలి' అని ఆమె డిమాండ్ చేశారు.

# ప్రజల భద్రత, రక్షణకు అధిక ప్రాధాన్యం

## బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో నిఘా

## తెలంగాణ డీజీపీ జితేందర్



**హైదరాబాద్, (ప్రజా మంటలు):**
ప్రజల భద్రత, రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో, డేటా సెక్యూరిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'హ్యాకథాన్–2024' కార్యక్రమాన్ని డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం డిజిటల్ సైబర్ సెక్యూరిటీ ప్రధానమైనదిగా మారింది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటైనప్పటి నుంచి చాలా కేసులను ఛేదించాం. సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలకు తిరిగి నగదు చెల్లింపులు చేశాం. గత ఏడాదిలో సైబర్ క్రైమ్ వల్ల డబ్బు కోల్పోయిన బాధితులకు రూ.150 కోట్లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా తిరిగి అందజేశాం. ఈ హ్యాకథాన్‌లో దేశ విదేశాల నుంచి సుమారు 10వేల మంది పాల్గొనడం సంతోషంగా ఉంది. భవిష్యత్‌లోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తాం' అని డీజీపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఇతర అధికారులు పాల్గొన్నారు. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్‌లో నిఘా పెట్టామని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. నగరానికి అక్రమంగా వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. నగరంలోని బంగ్లాదేశీయులపై నిఘా ఉంచామని.. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల ప్రకారం చర్యలు చేపడతామన్నారు. ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుకు తెలంగాణ పోలీసు శాఖ సిద్ధంగా ఉందని డీజీపీ చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

## తెలంగాణ..ఇకపై ఫ్యూచర్ స్టేట్

నినాదమని చెప్పారు. ప్రజలకు బాగా గుర్తుండిపోవాలన్నా...నిత్యం తమలో స్ఫూర్తి నింపేలా ఆయా రాష్ట్రాలకు ట్యాగ్‌లైన్ల్ పెట్టుకుంటారని తెలిసింది. అక్కడి ప్రజలకు ఎక్కువ ఆ రాష్ట్రం పేరు కన్నా...ట్యాగ్‌లైన్లే గుర్తుంటాయని చెప్పారు. దీంతో అప్పటికప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ఓ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ...ది ఫ్యూచర్ స్టేట్ అంటూ నామకరణం చేశారు.ఇకపై రాష్ట్రాన్ని అందరూ ఇలాగే పిలవాలని పిలుపునిచ్చారు. ఫ్యూచర్ స్టేట్‌లో పెట్టుబడులు పెడితే మీ ఫ్యూచర్‌కు ఢోకా ఉండదని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రానున్నది అంతా ఏఐ టెక్నాలజీ కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఆ తరహా పరిశ్రమలను హైదరాబాద్ తీసుకొచ్చేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తోంది. ఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ స్వర్గధామమని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం సైతం పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను అనుసరిస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు హైదరాబాద్ వచ్చి అక్కడి పరిస్థితులను చూసి పెట్టుబడులు పెట్టాలని కోరారు. ప్రభుత్వం తరఫున అన్ని అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి శీధర్‌బాబు హామీ ఇచ్చారు. ప్రపంచ టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూలమైన వాతావరణం ఉందన్నారు.

## రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రండి

ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సభలో మాట్లాడారు. హైదరాబాద్ ను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్కు టెక్నాలజీ సెంటర్ గా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచ స్థాయి ప్రమాణాలున్న భవిష్యత్తు నగరంగా మారుతుందని అన్నారు. హైదరాబాద్ తో పాటు టైర్ 2 పట్టణాల్లోనూ సేవా రంగాలను వృద్ధి చేయటంతో పాటు తయారీ రంగాన్ని విస్తరించి అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమతుల్యత పాటిస్తున్నామని చెప్పారు. రాబోయే దశాబ్దంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఎంచుకున్నారని, ఈ వృద్ధిని సాధించేందుకు అందరూ కలిసిరావాలని శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. మెరికాలోని అన్ని ప్రతిష్టాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా.. ఈ అలయెన్స్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఏడాది చివర్లో వేగాస్‌లో ఐటీ సర్వ్ అలయెన్స్ తమ వార్షిక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అమెరికా మాజీ అధ్యక్షులు సహా పలువురు పేరొందిన లీడర్లు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, హిల్లరీ క్లింటన్, స్టీవ్ ఫోర్బ్స్ లాంటి ప్రపంచ దిగ్గజాలు హాజరవుతారు. ఈ ఉత్సవాలకు హాజరుకావాలని అలయెన్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు.

# మనీష్ సిసోడియాకు భారీ ఊరట

### బెయిల్ మంజూరు చేసిన సుప్రం కోర్టు

### 17 నెలల సుదీర్ఘ కాలంతరవాత విముక్తి

న్యూఢిల్లీ,(ప్రజా మంటలు):
సిసోడియాకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆయనకు షరతులతో కూడిన బెయిల్‌ను సుప్రీం మంజూరు చేసింది. ఈ మేరకు ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడింది. ఎక్సైజ్ పాలసీ కేసులో 17 నెలల తర్వాత ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తుది తీర్పును వెలువరించింది. ప్రతి సోమవారం దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాలని సిసోడియాను సుప్రీం ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా సుప్రీం విచారించింది. విచారణ పూర్తయిన అనంతరం కొద్ది రోజుల క్రితం తీర్పును రిజర్వ్ చేసి నేడు వెలువరించింది. ఈ క్రమంలోనే 17 నెలల తర్వాత మనీష్ సిసోడియా బయటకు రానున్నారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ మద్యం విధానం కేసులో బెయిల్ లభించింది. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సైతం బెయిల్ మంజూరు కావడంతో ఆప్ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో సిసోడియాకు బెయిల్ సుప్రీం బెయిల్ ఇచ్చింది. ఏ నిందితుడిని కాలపరిమితి లేకుండా జైలులో ఉంచలేరని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేసు విచారణలో పురోగతి లేకపోతే... ఒక పరిమితి దాటిన తర్వాత జైలులో ఉంచలేరని పేర్కొంది. అలా కాదు అని... జైలులో ఉంచాలి అనుకుంటే ఆ వ్యక్తి హక్కులు హరించడమేనని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. బెయిల్‌కి అప్లికేషన్ పెట్టుకోవడం, బెయిల్ పొందడం వారి హక్కు అని ధర్మాసనం పేర్కొంది. సిసోదియాకు బెయిల్ ఇవ్వొద్దు అని దర్యాప్తు సంస్థలు చేసిన వాదనలు అన్నింటినీ ధర్మాసనం తోసిపుచ్చింది. విచారణ ఆలస్యం కావడానికి సిసోడియా కూడా కారణమన్న ట్రయల్ కోర్టు ఆదేశాలను సైతం పక్కనబెట్టింది. ఈ విషయంలో ఢిల్లీ హైకోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలను కూడా సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. బెయిల్ అనేది నియమమని.. జైలు మినహాయింపు అని ట్రయల్ కోర్టులు, హైకోర్టులు గ్రహించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ట్రయల్ వేగంగా జరిగేందుకు సిసోడియా సహరించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సిసోడియా బెయిల్‌ను ఈడీ, సీబీఐ వ్యతిరేకించాయి. సిసోడియా విచారణకు సహకరించడం లేదని, జాప్యం చేస్తున్నారని, అనవసరపు పత్రాలను తనిఖీ చేయాలని కోరుతున్నారని సుప్రీంకోర్టుకు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తెలిపారు. సిసోడియాకు బెయిల్ ఇస్తే సాక్ష్యాలను, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని బెయిల్ ఇవ్వొద్దని సుప్రీంకోర్టును దర్యాప్తు సంస్థలు కోరాయి. గతేడాది అక్టోబర్ నుంచి తనపై ఉన్న కేసుల్లో ఎలాంటి పురోగతి లేదని కాబట్టి తనకు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును సిసోడియా కోరారు. మొత్తానికి ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది.

## తవ్వకాల్లో కుండనిండా బంగారు నాణెళిలు

### పురాతన గ్రీకు రాజ్యానికి చెందినవిగా అంచనా

న్యూఢిల్లీ,ఆగస్ట్9 (ప్రజామంటలు):
తుర్కియే పశ్చిమ ప్రాంతంలో ఇటీవల పురాతత్వ శాస్త్రవేత్తలు తవ్వకాలు చేపట్టగా.. ఓ కుండ నిండా బంగారు నాణెళిలు బయటపడ్డాయి. వీటిపై మోకరిల్లిన విలుకాడు చిహ్నం ఉంది. వీటితోపాటు ఎంతో విలువైన పలు వస్తువులను కూడా గుర్తించారు. ఇవన్నీ క్రీస్తు పూర్వం ఐదో శతాబ్దానికి చెందినవిగా భావిస్తున్నారు. ఇవన్నీ పురాతన గ్రీకు రాజ్యానికి చెందినవిగా అంచనా వేస్తున్నారు. వీటిని సర్డిస్ అనే ప్రాంతంలో తయారుచేసినట్లు భావిస్తున్నారు. ఈ నాణెళిలను కిరాయి సైనికులకు చెల్లించేందుకు వినియోగించి ఉండొచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎవరూ తాము మరోసారి తీసుకునే అవసరం లేదని బంగారు నాణెళిలు పాతిపెట్టరని.. ఇవి ఎవరో దురదృష్టవంతుడైన కిరాయి సైనికుడికి చెందినవి కావొచ్చని యూనివర్శిటీ ఆఫ్ మిచిగాన్‌కు చెందిన క్రిస్టఫర్ రాటే పేర్కొన్నారు. ఒక్కో బంగారు నాణెం అతడి ఒక నెల జీతం కావచ్చని గ్రీక్ చరిత్రకారులు అంచనా వేస్తున్నారు. అప్పట్లో వెండి నాణెళిలను రోజువారీ ఖర్చులకు వాడేవారని భావిస్తున్నారు. క్రీస్తు పూర్వం 427లో ఏథెన్స్‌కు చెందిన ఓ జనరల్ పర్షియా తరఫున దాడి చేసిన కిరాయి హంతకుల సమూహాన్ని మట్టుబెట్టారని.. అందులో వ్యక్తికి చెందినవిగా అనుమానిస్తున్నారు.



## అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తించేలా చర్యలు

జనగామ ఆగస్ట్ 09 (ప్రజామంటలు):
అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో రైతు రుణమాఫీలో పలు కారణాలతో చెల్లింపులు జరుగని స్టేషన్ గన్ పూర్ నియోజకవర్గ స్థాయి రైతులతో శాసనసభ్యులు కడియం శ్రీహరి బ్యాంక్ అధికారులు జిల్లా అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... రైతు రుణమాఫీ విషయం పై మల్కాపూర్ లో 3 వేల మందికి పైగా రైతుల సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. అదే విధంగా లింగాల ఘనపూర్ మండలంలోని ఎనిమిది గ్రామాల రైతులు కలెక్టర్ కార్యాలయం నకు చేరుకొని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కెనరా, యూనియన్ బ్యాంక్ లలో ఏర్పడిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తేగా సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆధార్ నెంబర్ తో, సొసైటీల వద్ద తీసుకున్న రుణాలతో ఏర్పడిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ.... మూడో విడత రుణమాఫీ లోపే సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు అంగుళం కూడా ఆక్రమణకు గురి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెరువులోని శిఖం భూములకు కూడా బౌండరీలు ఏర్పాటు చేయాలన్నారు. త్వరలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు నిర్మించ తలపెట్టినందున అధికారులు అందుకు అనువైన స్థలాలను గుర్తించాలని అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భవనాలకు స్థలాలను కేటాయింపు చేయాలన్నారు.స్టేషన్గన్పూర్ మండల కేంద్రంలో పార్కు మోడల్ మార్కెట్ నిర్మాణాలకు స్థలం కేటాయించాలన్నారు.కోర్టు కేసులలో ఉన్న భూముల సమస్యలను కూడా పరిష్కరించవలసిన అవసరం ఉందన్నారు.ఈ నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేశ్ కుమార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న జిల్లా అధికారులు, బ్యాంక్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ కాలేజీలో స్వచ్ఛదనం-పచ్చదనం

సికింద్రాబాద్ ఆగస్ట్ 09 (ప్రజామంటలు):



పద్మారావునగర్ లోని సర్దార్ పటేల్ కాలేజీ లో శుక్రవారం అధికారులు స్వచ్ఛదనం%–%పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని నిల్వ ఉంచవద్దని జీహెచ్ఎమ్సీ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, డీసీపీ క్రిస్టోఫర్ లు స్టూడెంట్స్ కు అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి, ఇంటి పరిసరాల్లోని నిల్వ ఉన్న నీటిని పారబోయాలని చీఫ్ ఎంటమాలజిస్ట్ డా.రాంబాబు కోరారు. ఈసందర్భంగా మొక్కలను పంపిణీ చేశారు. కాలేజీలో గేట్ సమీపంలో రోడ్డుపైనే ప్రజలకు ఇబ్బందిగా ఉన్న కూరగాయల బండ్లను అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ కిరన్ రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ డా. ఎన్.హేమలత, వైస్ ప్రిన్సిపాల్ డా.అమర్ నాథ్ శర్మ, ఎంటమాలజీ సూపర్ వైజర్ రాజేందర్ రెడ్డి, చైన్ మాన్ జగదీశ్, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ లు కే. యాదగిరి, జీ. నారాయణ, ఏ. గోవింద్ రాజు, జవాన్ జాన్ సుందర్, జీ. రాజు పాల్గొన్నారు.

## 78 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు

గొల్లపల్లి ఆగస్ట్ 09 (ప్రజామంటలు):



జిల్లా విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ కరీంనగర్ ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది మరియు పౌరసరఫరాల క్షేత్రస్థాయి సిబ్బంది మల్యాల వారితో కలిసి జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు గ్రామంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇట్టి తనిఖీల్లో పస్తం కనకయ్య, మరియు గంధం కనకయ్య షెడ్లలో అక్రమంగా నిలువచేసిన 105 బస్తాలు సుమారు 78 క్వింటాల పిడిఎస్ బియ్యం గుర్తించి స్వాధీన పరుచుకొని ఆ బియ్యాన్ని జగిత్యాల పౌరసరఫరాల గోదాంకు తరలించడం జరిగిందని తెలిపారు తదుపరి పిడిఎస్ బియ్యం అక్రమ నిలువలు చేసిన సదరు వ్యక్తుల పైన 6ఏ కేసులు నమోదు చేసి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయడానికి సిఫారసు చేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లాలో కొందరు పిడిఎస్ బియ్యం అమ్మిన కొన్న ఏలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై కేసులు నమోదు చేయబడునని తెలిపారు. ఈ సోదాల్లో సీఐ బి ప్రశాంత రావు, తహసిల్దార్ ఏ దినేష్ చంద్ర,ఎస్ఐ కే నారాయణ బాబు,మల్యాల పౌరసరఫరా నాయబ్ తహసిల్దార్ బి.శ్రీనివాస్, మల్యాల పౌరసరఫరా ఇనిస్పెక్టర్ బి. ఎవన్ స్వామి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ డి. అశోక్ , ఎమ్. అనిల్ కుమార్ మరియు హెూంగార్డ్ బి. లింగయ్య పాల్గొన్నారు.

# ఆలస్యం కావచ్చు..కానీ తిరస్కరణ జరగదు

### సిసోడియాకు బెయిల్‌పై సునీతా కేజ్రీవాల్ స్పందన

న్యూఢిల్లీ,ఆగస్ట్9 (ప్రజామంటలు):
ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత మనీశ్ సిసోడియాకు భారీ ఊరట లభించిన క్రమంలో సిఎం కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ స్పదించారు. మద్యం కుంభకోణం కేసులో ఆయనకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూ చేసింది. ఈ నేపథ్యంలో సిసోడియాకు బెయిల్ రావడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. ఆలస్యం అయినా న్యాయమే గెలుస్తుందని అర్థం వచ్చేలా ఓ ట్వీట్ పెట్టారు. 'న్యాయం జరగడంలో కొంత ఆలస్యం కావొచ్చు. కానీ, తిరస్కరించబడదు' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.మద్యం కుంభకోణం కేసులో గతేడాది ఫిబ్రవరి 26న సిసోడియాను అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి తీహార్ జైల్లోనే ఉంటున్నారు. బెయిల్ కోసం తీవ్రంగా పోరాటం చేశారు. ఈ క్రమంలో సుప్రీం తీర్పుతో 17 నెలలుగా జైలు జీవితాన్ని గడుపుతున్న సిసోడియాకు భారీ ఊరట లభించినట్లైంది. ఈ నేపథ్యంలో దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పుపై ఆమ్ ఆద్మీ పార్టీ సంతోషం వ్యక్తం చేసింది. చివరికి సత్యమే గెలిచింది అంటూ ఆప్ నేతలు సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నారు. ఇక ఇదే కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా అరెస్టైన విషయం తెలిసిందే. ఈ ఏడాది మార్చిలో కేజ్రీని ఈడీ అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి ఆయన కూడా బెయిల్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.



ఈడీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ.. ప్రస్తుతం సీబీఐ కేసులో తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.మరోవైపు కేజీ జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 20 వరకు పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కస్టడీ గడువు ముగియడంతో సీబీఐ ఆయనను తిహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరిచారు. మద్యం పాలసీ కేసులో సిబిఐ అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ కేజీవ్రాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు సోమవారం కొట్టివేసిన విషయం తెలిసిందే.

# అదే గురుకులంలో మరో ఘటన

### పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థి మృతి

### ముగ్గురు విద్యార్థులకు అస్వస్థత..

### వారం వ్యవధి లో రెండో ఘటన

మెట్పల్లి ఆగస్టు 9( ప్రజా మంటలు)
జగిత్యాల జిల్లా మెట్ పల్లి సబ్ డివిజన్ పరిధిలో గల పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటకు చెందిన అనిరుద్ అనే ఆరో తరగతి విద్యార్థి అస్వస్థకు గురై మృతి చెందాడు. మెట్ పల్లి మండలం ఆత్మకూర్ చెందిన మోక్షిత్, మల్యాల మండలం తాటి పెల్లి గ్రామానికి చెందిన హేమంత్ సైతం అస్వస్థతకు గురికాగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.పది రోజుల క్రితం ఇదే గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థి పాముకాటుకు గురై మరణించగా మరో ఇద్దరు విద్యార్థులు సైతం ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.దీంతో అసలు ఈ పాఠశాలలో ఎం జరుగుతుందో అర్థం కానీ పరిస్థితి నెలకుంది. విషయం తెలుసుకున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పూర్వ జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత తో కలిసి పెద్దాపూర్



గురుకుల పాఠశాలను పరిశీలించి విషయం అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మరణించిన బాలుడి మృతదేహన్ని పరిశీలించారు. పది రోజుల వ్యవధిలో ఒకే స్కూల్ విద్యార్థులు ఇద్దరు మృతి చెందడం పై గురుకుల పాఠశాల సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేసారు.పాము కాటు తోనే విద్యార్థి మృతి చెందినట్లు గా ఎమ్మెల్యే అనుమానం వ్యక్తం చేసారు.

### జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం చేస్తున్న

## నిరసన దీక్షకు మద్దతు పలికిన-హిందు వాహిని నాయకులు



జగిత్యాల ఆగష్టు 9 (ప్రజా మంటలు)
జిల్లా కేంద్రంలో ఏడు రోజుల నుండి జర్నలిస్టు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టు దీక్షకు శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు. హిందు వాహిని నాయకులు వేముల సంతోష్ దీక్ష చేస్తున్న జర్నలిస్టులకు సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన హిందు వాహిని నాయకులు.ఈ సందర్భంగా హిందూ వాహిని నాయకులు వేముల సంతోష్ మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. జర్నలిస్ట్ దీక్షకు హిందూ వాహిని ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.ఈ దీక్ష శిబిరంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు పాల్గొన్నారు...

# పరిసరాల శుభ్రత - ఆరోగ్యానికి భద్రత: జమ్మికుంట ఎంపీడీవో భీమేష్


జమ్మికుంట ఆగస్టు 09 (ప్రజామంటలు):
స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమములో భాగంగా ఈరోజున ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వావిలాలఆవరణలో డాక్టర్ మహెూన్నతాపటేల్, ఎంపీడీఓ భీమేష్, ఎంపీఓ వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి,మొక్కలు నాటినారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి, కుండలు, గోలాలు, కూలర్ల, ప్లాస్టిక్ గ్లాస్ లలో, కొబ్బరి చిప్పలలో వున్న దోమల లార్వాలను గుర్తించి పారాబోసినారు. అనంతరం జిల్లా కలెక్టర్ మేడం గర్భవతుల ఆరోగ్య సంరక్షణ మరియు ప్రసావానంతర ఆరోగ్య సంరక్షణ సేవల గురించి ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన శుక్రవారం సభ ను ఈరోజు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ మహెూన్నత పటేల్ ఆధ్వర్యంలో ఈరోజు శుక్రవారం సభను గర్భవతులకు మరియు పాలిచ్చే తల్లులకు నిర్వహించిన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మహెూన్నత పటేల్ మాట్లాడుతూ%ొ%. గర్భం ధరించినప్పటి నుండి ప్రసవం వరకు గర్భవతులు తీసుకోవలసిన జాగ్రతలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. గర్భవతులు మంచి పోషకహారం తీసుకోవాలన్నారు. ఐరన్ లభించే ఆకుకూరలు, పండ్లు, గ్రుడ్లు, బెల్లం మరియు పాలు తీసుకోవాలన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత, తల్లికి, బిడ్డకి తల్లిపాల వల్ల కలిగే లాభాలా గురించి సవివరంగా వివరించి చెప్పినారు. గర్భవతులు ప్రభుత్య ఆసుపత్రిలలోనే ప్రసవం కావాలన్నారు. ప్రసవం వరకు నాలుగు హెల్త్ చెకప్స్ ఛేహించుకోవాలని సూచించిన్నారు. వ్యక్తి గత పరిశు భ్రత పాటించాలని, ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే హాస్పిటల్ కి వచ్చి, తగిన పరీక్షలు ఛేహించుకోవాలన్నారు. వావిలాల, పాపక్కపల్లి, నగరం మరియు నాగారం గ్రామాల గర్భవతులు, పాలిచ్చే తల్లులు ఈ శుక్రవారం సభకు వచ్చినారు. ఈ కార్యక్రమములో ఎంపీడీఓ భీమేష్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, డాక్టర్ మహెూన్నత పటేల్, డాక్టర్ శబాన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ నవీన్, అంగన్వాడీ సూపర్ వైజర్ పద్మ, హెల్త్ సూపర్ వైజర్ సదానందం, గ్రామకార్యదర్శి రాము, హాస్పిటల్ సిబ్బంది, ఎ.ఎన్.ఎం. రమ, అంగన్వాడీ టీచర్స్ మరియు ఆశా కార్యకర్తలు, గర్భవతులు పాల్గొన్నారు.





# వనమహెూత్సవంలో విద్యార్థులతో కలిసి చెట్లు నాటిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల ఆగస్త్ 09 (ప్రజామంటలు):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛధనం-పచ్చధనం కార్యక్రమంలో భాగంగా వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామంలో డబల్ బెడ్ రూం ఇండ్ల వద్ద పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా మాతా శిశు సంక్షేమ అధికారి, స్పెషల్ ఆఫీసర్ డా. నరేష్, ఎంపిడిఓ రమా దేవి, ప్రధాన ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, ఎంపిఓ రవి బాబు, మాజీ ఏఎంసి ఛైర్మెన్ నక్కల రాధ రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బోణగిరి నారాయణ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, రాజిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, మల్లేశం, ఏఈ రాజమల్లయ్య, ఏడిఈ జవహర్ నాయక్, నాయకులు నారాయణ రెడ్డి, ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




జనగామ జిల్లా కేంద్రంలో లాయర్ల పై పోలీస్ సీఐ ఎస్ఐ దాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి. లాయర్ లపైన దాడి దారుణం అసలు పోలీసులు ప్రజల కోసం పనిచేయాలని అన్నారు.

# పూడూరు హత్య కేసులో నిందితుల అరెస్ట్




జగిత్యాల ఆగస్ట్ 09 (ప్రజామంటలు):
పూడూరు మండల కేంద్రంలో జరిగిన కందుల రాజశేఖర్ హత్య కేసులో ఇద్దరు నిందితులు మామిడి కమల్, చిలివేరి తిరుపతి లను పూడూరు గ్రామ శివారులో అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులు, మృతుడు ఇద్దరూ పూడూరు గ్రామానికి చెందినవారు మరియు దగ్గరి దగ్గరి ఇండ్లలో నివసిస్తారు. గత కొంత కాలము నుండి మృతుడికి, నిందుతుడు మామిడి కమల్ కు మాటలు లేవు. గడ్డి కోసేందుకు పెగడపల్లి మండలం అయితుపల్లి గ్రామానికి వెళ్లారు. అయితే అయితుపల్లి గ్రామానికి రాగానే వర్షం రావడంతో గడ్డి కోయకుండా వెనుదిరిగారు. ఈ సమయంలో పుడూరు గ్రామ సమీపంలోని బీరప్ప ఆలయానికి సమీపంలో మద్యం సేవించడానికి వెళ్ళగా అక్కడికి మృతుడు వచ్చి వారితో మద్యం సేవించినాడు. కొద్ది సేపటి తర్వాతా ఇంకా బీర్లు కావాలని మృతుడు తన జేబులోని ఎటిఎం కార్డు ను నిందితునికి ఇచ్చి దాని పిన్ నెంబర్ చెప్పి వెళ్లి బీర్లు తీసుకు రమ్మని చెప్పినాడు. పుడూరు గ్రామంలోకి వెళ్లి మునిందర్ రెడ్డి బెల్ట్ షాప్ లో రెండు బీర్ లు తీసుకొని 360 రూ.లు తన గూగుల్ పే నుండి డబ్బులు చెల్లించి, బీరప్ప ఆలయానికి వెళ్లి, అక్కడ సిమెంటు నేలపై మృతుడు మరియు రెండవ నిందితుడు తిరుపతితో కలిసి కూర్చుని మద్యం సేవించారు. కొద్దిసేపటి తర్వాతా అక్కడ ఎవరు లేని సమయంలో మృతుడు పాత విషయాలు తీసి మాట్లాడుతుండగా నిందితుడు పాత విషయాలు ఎందుకు తీస్తున్నావని అడగడంతో ఇద్దరి మద్య గొడవ జరిగింది. ఇట్టి గొడవలో మృతున్ని నిందితుడు కర్రతో కొట్టడంతో మృతుడు కింద పడి, నెట్టి వేసినాడు. తర్వాత వెంటనే రెండవ నిందితుడు మరణించిన వ్యక్తిని తలపై కర్రతో పలుమార్లు కొట్టాడని పోలీసులు తెలిపారు. మృతుడి స్కూటీ సీటు తెరిచి పెట్రోల్ బాటిల్ తీసుకుని సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు మృతుడి శరీరంపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. జగిత్యాల డిఎస్పి రఘుచంధర్ సూచనలతో కేసును త్వరగా చేదించి, నిందితులను పట్టుకున్న మల్యాల సిఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్సై సౌడం సందీప్ మరియు ఇతర సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పి ఆశోక్ కుమార్ అభినందిచారు.

## స్టేట్ ఫిషరీస్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి

**పింగిలి రాకేష్ ముదిరాజ్ కోసం ఒడితల ప్రణవ్ మద్దతుగా లెటర్**



జమ్మికుంట ఆగస్ట్ 09 (ప్రజామంటలు):
కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు కల్పించాలని కోరుతూ గత 15 సంవత్సరాల నుండి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేసిన జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామ వాస్తవ్యుడు పింగిలి రాకేష్ ముదిరాజ్ కు స్టేట్ ఫిషరీస్ కార్పొరేషన్ వాయిస్ ఛైర్మన్ కోసం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వడితల ప్రణవ్ బాబు రాకేష్ కు మద్దతుగా రాష్ట్ర రవాణా బీసీ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ కు లెటర్ రాశారు. రాకేష్ కు తప్పనిసరిగా విసరీస్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపును ఇవ్వాలని ప్రతి ఒక్కరికి నా మద్దతు ఉంటుందని ఒడితల ప్రణవ్ బాబు తెలిపాడు.




# గాంధీలో కాంట్రాక్ట్ వైద్యుల భర్తీకి ఇంటర్వ్యూలు జిల్లా కలెక్టర్ పరిశీలన

సికింద్రాబాద్ ఆగస్ట్ 09 (ప్రజామంటలు):
గాంధీ మెడికల్ కాలేజీ లో ప్రొఫెసర్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్, సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ మొత్తం 60 ఖాళీలను కాంట్రాక్ట్ పద్దతిలో భర్తీకి గాను అధికారులు అర్హులైన అభ్యర్థులకు శుక్రవారం వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. బుధవారం ఈ పోస్టుల భర్తీకి గాను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ నోటిపికేషన్ జారీ చేసింది. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గాంధీ మెడికల్ కాలేజీని సందర్శించి, ఇంటర్వ్యూ ప్రక్రియను పరిశీలించారు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు ఈనెల 14న అపాయిమెంట్ లెటర్స్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో డీఎంఈ డాక్టర్ ఎన్.వాణీ, గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఇందిర, సూపరింటెండెంట్ డా. రాజకుమారి, వైస్ ప్రిన్సిపాల్స్ డా.రవిశేఖర్ రావు, డా. వాలియా, జిల్లా లా అధికారి వీరభద్రచారి పాల్గొన్నారు.

# టెక్నాలజీ సహాయంతో సెల్ ఫోన్ స్వాధీనం

## హ్యాట్సాఫ్ జమ్మికుంట పోలీస్

## జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి చేతుల మీదుగా అందజేత




జమ్మికుంట ఆగస్ట్ 09 (ప్రజామంటలు):
టెక్నాల సహాయంతో నాలుగు నెలల క్రితం పోగొట్టుకున్న సెల్ ఫోను దొరక పట్టిన వైనం జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన వీర్ల రవి సుమారు నాలుగు నెలల క్రితం తనకు సంబంధించిన రియల్ మీ సి 53 మోడల్ మొబైల్ ఫోను ను పోగొట్టుకోగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ టెక్నాలజీ ద్వారా ఫోనును దొరకబట్టి బాధితునికి అందించిన పట్టణ సీఐ వరగంటి రవి గారు. తను పోగొట్టుకున్న ఫోన్ ను తిరిగి తనకు అప్పగించిన సీఐ రవి కి వీర్ల రవి ధన్యవాదాలు తెలిపాడు.




# జనగామ నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పి. దామోదర్ రెడ్డి

# తాగునీటి పైప్ లైన్ నిర్మానికి నిధులు

## ఇచ్చిన మోడీకి పాలాభిషేకం

ధర్మపురి ఆగస్ట్ 09 (ప్రజామంటలు):



ధర్మపురి పట్టణ ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి తాగునీటి కోసం కష్టాలు పడుతున్నారు ఈ కష్టాలను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో అమృత్ జల్ పరియోజన పథకం ద్వారా దాదాపు 20 వేల కోట్లు మంజూరు చేసిన సందర్భంగా బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు బెజ్జారపు లవన్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి స్థానిక నందివిగ్రహం వద్ద పాలాభిషేకం చేయడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతో మార్కెట్లో వాటర్ ట్యాంక్ నిర్మాణం అదేవిధంగా మిషిన్ భగీరథ సంపు వద్ద మరో వాటర్ ట్యాంక్ నిర్మాణం కమలాపూర్ బోల్ చెరువు నుంచి ధర్మపురి వరకు దాదాపు 18 కిలోమీటర్ల నూతన పైప్ లైన్ల నిర్మాణం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నవి. ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే గారు ప్రజలకు చెప్పకపోవడం చాలా బాధాకరమని అన్నారూ. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బెజ్జరప్ లవన్, పిల్లి శ్రీనివాస్, బండారి లక్ష్మణ్, దొనకొండ నరేష్, గాజు భాస్కర్, తిరుమందాస్ సత్యానారాయణ, అప్పం మల్లేష్, మండలజు సూరజు, దివిటి శ్రీధర్, వేలగందుల ప్రణీత్, ఆసం సురేష్, కటకం ప్రవీణ్, నాగుల్, కాశెట్టి హరీష్, మోటార్ శ్రీను, భూమేష్, గుండా రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల మండల పొలాస గ్రామానికి చెందిన ఓ. వెంకటేష్ కు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 23 వేల రూపాయల విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com

-ఎడిటర్

## మనిషిగా బతుకు..

భానునికి భారం కాదు జగతి
పంచభూతాల మమేకమైన
ప్రకృతికి కాదు భారం మానవాళి

తల్లికి కాదు  భారం పిల్లలు
బాధ్యతతో పెంచే తల్లితండ్రులు...
ఎంతమంది పిల్లలున్నా....
ఓర్పుతో, నేర్పుతో
ఎన్ని కష్టాకొచ్చినా.... ఎదుర్కొంటూ
తమ పిల్లల భవిష్యత్తు కై
పాటుపడుతారు...
అహర్నిశలు కృషి చేస్తారు ..
అందమైన భవిత నందిద్దామని
సుఖవంతమైన జీవితం ఇవ్వాలని..

కానీ..........
ఆ పిల్లలు
(అందరు కాదు .....)
పెరిగి పెద్దయిన తర్వాత
గమ్యం చేరిన బాటలు మరచి
సవరించిన తప్పటడుగులు మరచి
కొసరి కొసరి తినిపించిన
అమ్మ గారాబము మరచి
వేలు పట్టుకొని సమాజాన్ని చూపిన
నాన్న ప్రేమను మరచి
అక్కాచెల్లెళ్ల అనురాగాన్ని మరచి
అన్నతమ్ముల్ల అనుబంధాలు మరచి
ఆలు పిల్లలే సర్వస్వమని....
ఆదాయాలు పెంచుకొనుటే ప్రధానమని
కాలం కంటే ముందుగా వెళ్లాలని
పరుగులు తీస్తున్నాడు.....

తనవారెవరో, పరాయి వారెవరో గుర్తించక
తల్లితండ్రుల మరచి...
మానవత్వాలు విడిచి
ఇంటినుండి తరుముతున్నాడు
వృద్దాశ్రమాల బాట చూపిస్తున్నాడు..
బాధ్యతలు మరచి
బరువుగా గుర్తించి
తనకు తానే బలై పోతున్నాడు
తెలియని ఉబి లో దిగుతున్నాడు...
ధనమే జగమని బతుకుతున్నాడు...
రేపు.............
తమ పిల్లలు కూడా
తమకు అదే పరిస్థితి
తీసుక వస్తారని...
గుర్తించకున్నాడు..
బాధ్యతలు మరుస్తున్నాడు...
దుర్గతులు పొందుతున్నాడు...

ఇలా జరగొద్దంటే......
ఓ...... మనిషి.....
నిన్ను నీవు తెలుసుకో
నీ వారందరిని ప్రేమించు
అందరు నా వాళ్ళని గుర్తించు..
సమాజ హితము కోరు
మానవత్వం పరిమళాలు పూయించు...
మనిషిగా.... బతుకు.....

రచన:
లగిశెట్టి ప్రభాకర్
జనగామజి
9441700316

# శ్రీరాంసాగర్‌లో ఏటేటా ఇసుక మేటలు

### నీటి నిల్వ సామర్థ్యం క్రమేపి తగ్గుదల

### నిపుణుల నివేదికను పట్టించుకోని నాటి బిఆర్ఎస్



నిజామాబాద్,ఆగస్ట్9 (ప్రజామంటలు):
శ్రీరాంసాగర్‌లో ఏటేటా వరదల కారణంగా ఇసుక మేటలు పెరుగు తున్నాయని, పూడిక కారణంగా నిల్వ సామర్థ్యం తగ్గుతోందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. మొన్నటి వేసవిలో చుక్కనీరు లేకుండా ఎండిపోయింది. అప్పుడే పూడికను గుర్తించి చర్యలు తీసుకుని ఉంటే బాగుండేది. ఈ పూడిక సమస్యలపై నిపుణులు నివేదించినా, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా సమస్యకు పరిష్కారం దక్కడం లేదు. గతంలో చెరువుల్లో పూడిక తీసామని చెప్పకున్న నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి సీరియస్ సమస్యలపై స్పందించి తగిన చర్యలు తీసుకోలేకపోయింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్దం పూర్తయినా ఇప్పటికీ చర్యలను చేపట్టక పోవడం గమనార్హం. రైతులకు 1983లో ప్రాజెక్టు అందు బాటులోకి వచ్చిన సమయంలో 112 టీఎంసీలు ఉన్న నీటి నిల్వ సామర్థ్యం.. 2010 వచ్చే వరకు 90 టీఎంసీలకు పడి పోయింది. వరదనీటి ద్వారా మట్టి, ఇసుక వచ్చి చేరడం వల్ల ఎస్సారెస్పీ సామర్థ్యం మరింత తగ్గిందని ఇంజనీరింగ్ నిపుణులు అంచనా వేశారు. అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్రం హయాంలో 2014లో రాష్ట్ర ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ అధికారులు ఎస్సారెస్పీలో 15 రోజుల పాటు సర్వే చేశారు.

పోచంపాడు నుంచి బాబ్లీ వరకు పడవలలో ప్రాజెక్టు అంతా తిరుగుతూ హైడ్రోపోనిక్స్ విధానంలో సర్వే నిర్వహించారు. ప్రాజెక్టులోని అన్ని ప్రాంతాలు తిరిగి వివరాలు సేకరించారు. పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందించారు. రాష్ట్ర ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ వారు నిర్వహించిన సర్వే ప్రకారం ప్రస్తుతం ప్రాజెక్టులో 80.10 టీఎంసీల నీళ్లే నిలువ ఉంటున్నాయని గతంలోనే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీనిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ నివేదిక ప్రకారం గెజిట్ విడుదల చేయాలని ఇంజనీరింగ్ నిపుణులు నివేదికలో కోరారు. కాగా, అప్పుడే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటంతో ఈ నివేదికను పట్టించుకోలేదు. ఇప్పటికీ అమలు చేయలేదు. వారి సర్వే ప్రకారం ప్రతీ సంవత్సరం భారీగా మట్టి, ఇసుక వచ్చి చేరుతోంది. దీని వల్ల ప్రతి యేటా ఒక టీఎంసీ వరకు సామర్థ్యం తగ్గుతోందని వారు అంచనా వేశారు. ఇలాగే ఇసుక, మట్టి కొన్నేళ్ల పాటు వస్తే నీటి నిల్వ సామర్థ్యం భారీగా తగ్గుతుందని వారు స్పష్టం చేశారు. ఇది ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు రైతుల పంటపొలాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని నివేదికలో పేర్కొన్నారు. ఈ మట్టి, ఇసుక రాకను మొదటనే అరికట్టాలని వారి నివేదిక ద్వారా కోరారు. ప్రాజెక్టు ఎగువన గోదావరిలో వనాలు పెంచాలని, చిన్న, చిన్న చెక్‌డ్యాంలను నిర్మించాలని వారు సూచించారు. గోదావరి నదిలో చెట్లను పెంచుతే ఇసుక, మట్టి ప్రాజెక్టు వరకు రాకుండా ఆగుతుందని వారి నివేదికలో సూచించారు. ఇప్పటి వరకు మాత్రం ప్రభుత్వం ఆ నివేదికను పట్టించు కోలేదు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్య వివరాలను మార్చలేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును గోదావరి పై 112 టీఎంసీల సామర్థ్యంలో నిర్మించారు. ఈ ప్రాజెక్టును 1983లో జాతికి అంకితం చేశారు. అప్పటి నుంచి ప్రాజెక్టు ద్వారా ఆయకట్టుకు సాగునీటిని అందిస్తున్నారు. ప్రాజెక్టు ప్రారంభించినప్పటి నుంచి ఏడు సార్లు మినహా, మిగతా అన్ని సార్లు గేట్లను ఎత్తి వరద నీటినిను గోదావరి నదిలోకి వదిలారు. ప్రతియేడు ప్రాజెక్టుకు భారీగానే వరద వస్తుంది. గోదావరి, మంజీరా, హరిదా నదులతో పాటు వాగుల ద్వారా ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు నుంచి కాకతీయ, లక్ష్మి, సరస్వతీ కాలువల ద్వారా ఆయకట్టుకు సాగు నీరు అందిస్తున్నారు. ప్రాజెక్టుపై ఆధారపడి గుత్ప, అలీసాగర్‌తో పాటు ఇతర ఎత్తిపోతల పథకాలకు కూడా సాగునీరు అందిస్తున్నారు. ప్రాజెక్టును నిర్మించిన సమయంలో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించాలని నిర్ణయించారు. ఇందుకోసం సాగునీటి కాలువల నిర్మాణం చేపట్టారు. ఇప్పటికీ 90 టీఎంసీల నీళ్లు ఉన్నట్లే నివేదికలు ఇస్తున్నారు. వరద ద్వారా వచ్చే మట్టి, ఇసుక నియంత్రణకు చర్యలు తీసు కోలేదు. ప్రాజెక్టు అధికారులు మాత్రం ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ సర్వే చేసింది వాస్తవమేనని తెలిపారు. దానిపై నిర్ణయం తీసుకోవాల్సింది ప్రభుత్వమేనని వారు తెలిపారు. ప్రభుత్వం ఎస్సారెస్పీపై దృష్టి సారించి చర్యలు చేపడితే నీటి నిల్వ సామర్థ్యం పెరగగలదు. ఈ వర్షాకాలం ముగిసిన తరవాత అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు పూనుకుంటే మంచిదని రైతులు అంటున్నారు.

## టమాటా రైతులకు మంచికాలం

### అమాంతంగా పడిపోకుండా ధరల స్థిరీకరణ

### ధరలు పెరగడంతో ఆనందంలో రైతాంగం

చిత్తూరు,ఆగస్ట్9 (ప్రజామంటలు):
ఉమ్మడి చిత్తూరు జిల్లా పడమటి మండలాల్లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన టమోటా రైతులు క్రమంగా లాభాల్లో పడుతున్నారు. ఇటీవల టమాటా ధరలు గతంలో లాగా అమాంతంగా పడిపోవడం లేదు. మార్కెట్లో స్థిరీకరణ సాగుతోంది. ఇటీవల మరోమారు టమాటా ధరలు అమంతంగా వందకు పెరిగాయి. ఇప్పుడు 40-50 మధ్యన కొనసాగుతున్నాయి. దీంతో రైతులకు గిట్టుబాటు ధరలు వస్తున్నాయి. పంట ఎక్కువగా సాగు చేసి గిట్టుబాటు ధరలు దక్కడంతో లాభాలు పండించారు. గతంలో ఏటా పండించిన పంటలకు పతనమైన ధరలతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు ఇటీవలి ధరలు భారీగా లాభాలు తెచ్చి పెట్టాయి. గతంలో టమోటా ఇతర ఉద్యాన పంటలకు, పూలతోటల సాగుకు ఎకరాకు రూ.5 నుంచి 15 వేల వరకూ ప్రభుత్వం ప్రోత్సాహకరంగా అందజేసేది. దీంతో పెట్టుబడులకు రైతులు తడుముకోవలసిన పని ఉండేది కాదు. అదే విధంగా టమోటా ధరలు కనిష్ట స్థాయికి పడిపోయినప్పుడు ప్రభుత్వం చొరవ తీసుకుని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి ధరల పతనాన్ని నియంత్రించేది. గత మూడేళ్లుగా ఆ పరిస్థితులు లేవు. ఏ పంట పెట్టాలన్నా రైతులు పెద్ద సాహసమే చేయాల్సి వచ్చేది. ఇక్కడ రైతులు కష్ట, నష్టాలను ఓర్చుకుంటూ ఏళు ‚గా టమోటా పంటనే సాగు చేస్తూ జీవనం సాగించారు. ఎకరా పొలం దగ్గర నుంచి పది ఎకరాల పొలం ఉన్న రైతు వరకు ఈ సీజన్‌లో ఎంతో కొంత పంట సాగు చేస్తేనే వారికి తృప్తి. అంతేకాక అధునాతన పంట విధానంతో జిల్లా, ఇతర ప్రాంతాల రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఇప్పుడు లాభాలు లక్షల్లో ఆర్జిస్తున్నారు. ఇక తమకు ఢోకా లేదన్న రీతిలో ధీమాగా ఉన్నారు. పంట సాగు ప్రకృతి వైపరీత్యాలు, ధరలు పతనంతో కుదేలు చేసినా మంచి రోజులు రాకపోతాయా అన్న ఆశతో ఇంతకాలం ఎదురు చూశారు. అనూహ్య రీతిలో మే నెల చివరివారం నుంచి టమోటా ధరలు పుంజుకున్నాయి. జూన్‌లో ధరలు చుక్కలనంటాయి. మదనపల్లె, కలికిరి, పలమనేరు, కలకడ, గుర్రంకొండ మార్కెట్లలో కిలో రూ.వందకు చేరుకుంది. బహిరంగ మార్కెట్లలో వినియోగదారులు కిలో రూ.100 నుంచి రూ.125 వరకూ ధర పెట్టి కొనక తప్పలేదు. ఈ సీజన్‌లో ధైర్యం చేసి సాగు చేసిన కొంతమంది రైతులను లక్షాధికారులను చేసింది. ధరలు ఆశాజనకంగా ఉండటంతో అప్పటి వరకూ స్తబ్దుగా ఉన్న రైతులు టమోటా సాగుకు పూనుకున్నారు. దీంతో దిగుబడి ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన టమోటాలు మార్కెట్లను ముంచెత్తాయి. ఫలితంగా ధరలు కూడా కలసివచ్చి రైతులను లక్షాధికారులను చేశాయి. ఎకరాకు దాదాపు రూ.2 లక్షల వరకు పెట్టుబడులు పెట్టి రెండు చేతుల ఆర్జించారు. ప్రతికూలతలను అధిగమించి పంటను సాధించి ధరలు పెరగంతో రైతులకు ఊరట దక్కింది. రైతులకు కావాల్సిన సౌకర్యాలను ప్రభుత్వం గుర్తించి ఆదుకుంటే రైతులకు కొంతైనా ఉపశమనం కలుగుతుంది. ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి. భారీ పంట వ్యయంతో కూడిన టమోటా సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. విధి వక్రీకరిస్తే తలకిందులయ్యే పరిస్థితి ఎదురవుతోంది. రైతులకు అధికారులు తమ సూచనలు, సలహాలు అందించి టమోటాలో అంతర పంటల సాగు ఇతర లాభదాయ కమైన పంటల సాగుపై అవగాహన కల్పిస్తే నష్టాల నుంచి రైతు బయట పడే ఉపశమనం కలుగుతుంది.

## బంగ్లా హింసాకాండలో హిదువులు బలిపశువులు ..!

దేశ విభజన గాయాలు ఇంకా వెన్నాడుతూనే ఉన్నాయి. దేశం ముక్కలయినా..హిందువులకు రక్షణ లేకుండా పోయింది. తాజాగా బంగ్లాదేశ్ ఘటనలు తీవ్ర వేదనను మిగిల్చాయి. రిజర్వేషన్ల ఆందోళన కాస్తా హిందువుల ఊచకోతకు కారణమయ్యిందన్న వార్తలు ఆందోళ కలిగిస్తున్నాయి. అక్కడ జరిగిన హింసా కాండకు సంబంధించిన వీడియోలు గగుర్పొడిచే విధంగా ఉన్నాయి. పనిగ్గటుకుని, వెంటాడి హిందువులను ఊచకోతలకు గురి చేశారు. ఉరేశారు. కాళూచేతులు కట్టేసి క్రూరంగా హింసించి చంపిన వీడియోలు భయోత్పాతాన్ని కలిగిస్తున్నాయి.పాకిస్థాన్ ఏర్పడినప్పుడు సైతం ఇదే రకంగా అక్కడ ఉంటున్న హిందువులను ఊచకోతకు గురిచేశారు. భారత్ నుంచి రైళ్లల్లో ప్రయాణికులు వెళితే పాక్ భూభాగం నుంచి వచ్చిన రైళ్ల్లోశవాల గుట్టలు వచ్చాయి. అఫ్ఘాన్‌లో కూడా ఇటీవల తాలిబన్ల వశం అయ్యాక హిందువులను ఊచకోతకు గురిచేశారు. బతుకు జీవుడా అంటూ ఎంతోమంది భారత్‌కు పారిపోయి వచ్చారు. భారత్‌లో ఏ చిన్న సంఘటన జరిగినా అరిచి గీపెట్టే ప్రతిపక్షాలు ఇప్పుడు బంగ్లాలో జరుగుతున్న ఊచకోతలపై నోరు మెదపడం లేదు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న వేళ ఈ ఘటనలపై చర్చించి, గట్టి హెచ్చరికలు చేయాల్సిన పాలకులు కూడా మిన్నకుండి పోయారు. ప్రపంచంలో ఎక్కడ ఏమి జరిగినా హిందువులు బలవుతున్నారు. నిజానికి ఇవాళ బంగ్లా ఇలా ఉందంటే దానికి భారత్ కారణం. ఆ దేశానికి స్వాతంత్ర్యం ఇప్పించిన ఘన భారత్‌ది. ఆనాడు ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా పోరాడి, బంగ్లాను విముక్తం చేసిన ఘనత భారత్‌ది. కానీ ఆ కృతజ్ఞత లేకుండా అక్కడి మెజార్టీ ప్రజలు మైనార్టీ హిందువులను ఊచకోతలకు గురి చేశారు. ఇళ్లను లూటీ చేశారు. ఆలయాలు ధ్వసం చేశారు. ఇది ఇప్పటికిప్పుడు జరిగింది కాదు. ఆదినుంచీ అక్కడ ఇదే జరుగుతోంది. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చిన ఉగ్రమూకలు..హిందువులను ఊచకోతకు గురి చేస్తున్నా పట్టించుకోక పోవడం దారుణం. అక్కడి పాలకులు కూడా నోరు మెదపడం లేదు. తాజాగా ఈ ఘటనలపై హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ సోషల్ మీడియాలో స్పందన చూపారు. అక్కడి మైనార్టీలపై దాడులను ఖండించారు. విపక్ష నేత రాహుల్ సహా, అఖిలేశ్ యాదవ్ తదితర నేతలు నోరుమెదపడం లేదు. ప్రధాని మోడీ కూడా కనీసం పార్లమెంటులో ప్రకటన చేయడం లేదు. పారిపోయి వచ్చిన హసీనాకు మాత్రం ఆశ్రయం కల్పించారు. బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయిన తర్వాత చెలరేగిన హింసలో 232 మంది ప్రాణాలు కోల్పోయారనీ,జులై రెండోవారం నుంచి చూస్తే మొత్తం మృతుల సంఖ్య 560 ఉంటుందని మీడియా నివేదిక ఒకటి వెలువడింది. దోపిడీలు, లూటీలు జరగవచ్చనే ఆందోళనతో బంగ్లాదేశ్ వాసులకు కంటినిండా నిద్ర కరవయ్యింది. ఏటీఎంలలో, బ్యాంకుల్లో నగదు లభ్యం కావట్లేదు. బంగ్లాదేశ్‌లో హింసకు తెరపడాలని అమెరికా కాంగ్రెస్‌లో భారతీయ అమెరికన్ సభ్యులు- రో ఖన్నా, రాజా కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు. కల్లోలిత దేశంలో హిందువులు సహా మైనారిటీలపై దాడుల్ని పలువురు ప్రముఖులు ఖండించారు. ఆ దేశంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధమని అమెరికా ప్రకటించింది. నిజానికి అక్కడ హిందువుల ఊచకోతపై పార్లమెంటులో చర్చించాల్సిన అవసరం ఉంది. బంగ్లాకు కూడా గట్టి హెచ్చరికలను పంపాలి. అధికార పగ్గాలు చేపట్టిన నోబెల్ గ్రహీత యూనస్ మైనార్టీ హిందువుల రక్షణకు పూనుకోవాలి. ఈ మేరకు అతని నుండి హామీని పొందగలగాలి. అక్కడి పరిస్థితిపై భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్‌తో బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ లామీ గురువారం ఫోన్‌లో చర్చించారు. శరణార్థుల ముసుగులో జిహాదీలెవరూ భారత్‌లోకి రాకుండా చూడాలని, హిందువులకు ఆ దేశంలో రక్షణ కల్పించాలని విశ్వహిందూ పరిషత్ విజ్ఞప్తిచేసింది. బంగ్లాదేశ్ సరిహద్దు వద్ద కాపలాకు
సైన్యంతో కలిసి పనిచేయడానికి వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ కార్యకర్తలు సిద్ధమని తెలిపింది. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడుల్ని ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. ఆ ఘటనలు ఆందోళనకరమని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ క్రమంలో అక్కడ శాంతి భద్రతల పునరుద్దరణకు తాత్కాలిక ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. నోబెల్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ మహ్మద్ యూనస్ నేతృత్వంలో 17మందితో బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది.బంగ్లాదేశ్‌లో శాంతిని పునరుద్ధరించడం, వారాల తరబడి హింస కొనసాగిన నేపథ్యంలో తాజాగా ఎన్నికలకు సిద్ధమవడం ప్రస్తుతం యూనస్ ముందున్న కీలకమైన సవాళ్లు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లపై తలెత్తిన ఆందోళనలు, నిరసనలతో షేక్ హసీనా ప్రభుత్వం పతనమైన మూడు రోజుల వ్యవధిలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. రాజ్యాంగాన్ని పరిక్షిస్తానని, నిజాయితీగా తన విధులను నిర్వర్తిస్తానని యూనస్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పౌరుల భద్రతకు హామీ కల్పించే ప్రభుత్వాన్ని అందిస్తామని అన్నారు. ఇదే సందర్భంలో మైనార్టీలకు భద్రతతో పాటు భరోసా కల్పించాల్సి ఉంది. భవిష్యత్ నిర్మాణంలో మహిళల పాత్ర ఎనలేనిదని యూనస్ నొక్కిచెప్పారు.తాత్కాలిక ప్రభుత్వ అధినేతగా ప్రమాణ స్వీకారం చేసిన యూనస్‌కు ప్రధాని మోడీ అభినందనలు తెలిపారు. త్వరలోనే బంగ్లాదేశ్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అయితే ఇదే సందర్భం లో అక్కడ హిందువుల ఊచకోత గురించి ప్రస్తావించి ఉంటే బాగుండేది. నిజానికి మనదేశంలో నాయకులు ఎక్కడ హిందువులపై ఊచకోతలు జరిగినా స్పందించిన దాఖలాలు లేవు. ఇతరత్రా ఏమి జరిగినా చిర్రున లేస్తారు. మనదేశంలో ఒకప్పుడు భాగమైన తూర్పు బెంగాల్ ఇప్పుడు బంగ్లాదేశ్‌గా అవతరించింది. అది కూడా మన పుణ్యాననే. ఇలాంటి దేశంలో ఉన్న హిందువులను ఏరివేయడం అన్నది ఓ క్రమపద్దతిలో సాగుతోంది. తాజాగా అక్కడ జరిగిన హింసా ఘటనపై జగ్గీవాసుదేవ్ కూడా తీవ్రంగానే స్పందించారు. అక్కడి హిందువుల రక్షణకు చర్యలు తీసుకోవా లని కోరారు. అయినా ప్రభుత్వంలో చలనం కానరాలేదు. నిజంగా ఇది దురదృష్టం. ఇప్పటికైనా యూనస్ ప్రభుత్వంపై భారత్ ఒత్తిడి తేవాలి.



గొల్లపెల్లి మండలం మల్లన్నపేట మాజీ ఎంపీపీ భీమా సంతోష్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి , పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛధనం-పచ్చధనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల ఆగస్ట్ 09 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛధనం-పచ్చధనం కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామంలో డబల్ బెడ్ రూం ఇండ్ల వద్ద పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా మాతా శిశు సంక్షేమ అధికారి, స్పెషల్ ఆఫీసర్ డా. నరేష్, ఎంపిడిఓ రమా దేవి, ప్రధాన ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, ఎంపిఓ రవి బాబు, మాజీ ఏఎంసి ఛైర్మెన్ నక్కల రాధ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బోణగిరి నారాయణ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, రాజిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, మల్లేశం, ఏఈ రాజమల్లయ్య, ఏడీఈ జవహర్ నాయక్, నాయకులు నారాయణ రెడ్డి, ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లోని హిందువులకు మద్దతుగా కొవ్వొత్తులు వెలిగించి మద్దతు



జనగామ ఆగస్ట్ 09 (ప్రజామంటలు): బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులకి నిరసనగ జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట వద్ద ఉన్న వాకింగ్ ట్రాక్ లో బైరు వెంకన్న ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా నిరసన తెలిపారు. బంగ్లాదేశ్ లో ఉన్న హిందువులతో పాటు భారత్ నుంచి బంగ్లాదేశ్ కి ఉన్నత చదువులకోసం వెళ్లిన విద్యార్థులపై దాడులను ఆపాలంటూ నిరసన తెలుపుతూ. ఓ హిందు మేలుకు నీ ధర్మాన్ని కాపాడుకో, ఆపాలి, ఆపాలి బంగ్లాదేశ్ లోని హిందువులపై దాడిని ఆపాలి అంటూ శాంతియుతంగా నిరసన తెలపారు. ఈ కార్యక్రమంలో బైరు వెంకటేశ్వర్లు, గన్ను కార్తీక్, నవీన్, అంజిరెడ్డి, రమేష్, మహేందర్, శ్రీకాంత్, నవీన్ పాల్గొన్నారు.

## కబ్జా చేసిన భూమిపై ఆఫీసర్ల సర్వే



జమ్మికుంట ఆగస్ట్ 09 (ప్రజామంటలు): జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ ఆఫీసు సమీపంలో ఉన్న సర్వే నం.467లో గల ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మించిన ఘటనపై అధికారులు కదిలారు. శుక్రవారం జమ్మికుంట తహశీల్దారు జి. రమేష్ బాబు ఆధ్వర్యంలో డివిజన్ డీఐ ఫయాక్ అలీ జమ్మికుంట సర్వేయర్ మనోజ్‌తో పాటు పలువురు సిబ్బంది స్థలాన్ని సర్వే చేయడానికి వెళ్లారు. గత కొద్దిరోజులుగా వివిధ దినపత్రికల్లో వస్తున్న వార్తలతో పాటు పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త గుర్రపు మహేందర్‌గౌడ్ తహశీల్దార్‌కు ఈ స్థలంపై ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సర్వేకు అధికార యంత్రాంగం వచ్చింది. అధికారులు సర్వేకు ప్రయత్నం చేయగా కొంతమంది ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. దీనితో అధికారులు వారిపై సీరియస్ అయ్యారు. తమ విధులకు ఆటంకం కలిగించవద్దని, ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు వారికి తెలిపారు. ఈ స్థలం విషయంలో మధ్యవర్తిత్వం వహిస్తున్న కొంతమంది వ్యక్తులు తహశీల్దారును కలిసి 10 రోజుల సమయం ఇవ్వాలని, స్థల యజమాని వస్తారని అడిగారు. దాంతో తహశీల్దారు వారికి పది రోజుల సమయం ఇచ్చారు. రెండు రోజుల్లో స్థల యజమానులకు నోటీసులు జారీ చేస్తామని వెల్లడించారు. అధికారులు ఓ వైపు స్థల విషయమై మాట్లాడుతుండగానే కొందరు వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై బూతుపురాణం మొదలుపెట్టారు. ప్రభుత్వ భూమి కబ్జాపై వరుస కథనాలు రాస్తున్న పాత్రికేయులను దూషించడం సరికాదని, వారిని తిట్టడం హేయమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## కాంగ్రెస్ కు గుండెకాయ వంటిది యూత్ కాంగ్రెస్

### డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్

(రామ కిష్టయ్య సంగన భట్ల)

ధర్మపురి ఆగస్ట్ 09 (ప్రజామంటలు): యూత్ కాంగ్రెస్ అనేది కాంగ్రెస్ పార్టీకి గుండె వంటిదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో యువత ముందుండి పోరాటం చేసారని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే, జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గుర్తు చేశారు. జాతీయ యువజన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్ర వారం ధర్మపురి మండల కేంద్రంలో నియోజక వర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింహారాజు ప్రసాద్ ఆద్వర్యంలో నిర్వహించిన జెండా పండగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ...తాను కూడా యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త స్థాయి నుండి జడ్పీ చైర్మన్ గా, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా పని చేసి, ప్రస్తుతం ప్రభుత్వ విప్ గా, ధర్మపురి ఎమ్మెల్యేగా, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా కొనసాగుతున్నానని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినందున రాష్ట్ర యువతకు ఉద్యోగాల, నిరుద్యోగ భృతి విషయంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని, రాహుల్ గాంధీ, భారత్ జోడో యాత్ర, రేవంత్ రెడ్డి హాథ్ సే హాథ్జో



జోడో పాద యాత్ర స్ఫూర్తిగ యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుకు వెళ్ళాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సుస్థిర పాలన అందించే ప్రయత్నం లో యువజన కాంగ్రెస్ కృషి చేయాలని కోరారు. యువజన కాంగ్రెస్ ధర్మపురి నియోజకవర్గ నాయకులు సింహారాజు ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలో పని చేసి ఎంతో మంది దేశ రాజకీయల్లో నాయకులుగా ఉన్నారని గుర్తుచేసారు. కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మల్లాంటిది యూత్ కాంగ్రెస్ అన్నారు. అత్యధిక యువ సైనికులు పని చేసే సంస్థ యూత్ కాంగ్రెస్ అని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి తీసుకువచ్చే బాధ్యత యువ సైనికుల మీద ఉందన్నారు. ధర్మపురి మండల నేతలు వేముల రాజేశ్, రాందేని మొగిలి, అప్పం తిరుపతి, సుముక్, వొజ్జల లక్ష్మణ్, అప్పం శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నాగ పంచమి వేడుకలు

**రామ కిష్టయ్య సంగన భట్ల**



**ధర్మపురి ఆగస్ట్ 09 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలో శ్రావణ శుద్ధ పంచమి (నాగుల పంచమి) పర్వ దినాన్ని పురస్కరించు కుని వేడుక లను శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. క్షేత్ర పరంపరానుగత ఆచరణ లో భాగంగా వివిధ ప్రదేశాలలో నాగదేవతలను, ఇష్ట కామ్య సాఫల్యానికై పూజించారు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అనుబంధమైన శ్రీరామలింగేశ్వర ఆలయంలో దేవస్థానం వేద పండితులు ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, దేవళ్ల విశ్వనాథ శర్మల ఆచార్యత్వం లో, ప్రతిష్ఠిత నాగదేవతకు, నంది విగ్రహ సమీపస్థ నాగ దేవతకు ఆవుపాలతో అభిషేకించి, సర్పసూక్త యుక్త నాగదేవతా శోడషోపచార పూజలు అభిషేక, హారతి, మంత్ర పుష్పాలు సాంప్రదాయక కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని నంది విగ్రహ కూడలి వద్ద ప్రతిష్ఠిత మైన, 1979లో ధర్మపురి దానకర్ణులు కొరిడె సదాశివ శర్మ దంపతులచే పునరుద్ధరింప బడిన నాగేశ్వరాలయంలో వేదవిదులు ప్రత్యేక పూజాదులను నిర్వహించారు. వివిధ వాడలలోగల శివ పంచాయతనాలలో, నిరాహార యుక్తంగా, సాంప్రదాయ పద్ధతిలో నిర్మల మనస్కులైన, నూతన వస్త్ర ధారిణులైన ముత్తయిదువలు అకాల మృత్యు నివారణార్థం, సంతానార్థం మరియు సంతాన క్షేమార్థం భక్తి శ్రద్ధలతో పూజలు జరిపి, ప్రత్యేక ప్రార్థనలు గావించి, చలిమిడి, వడ పప్పు, నువ్వుల పిండి, పండ్లు, పాలు ఆది నైవేద్యాలను సమర్పించుకున్నారు. క్షేత్ర శివారులలోగల అక్కపెల్లి రాజేశ్వర ఆలయ సమీప పుట్టలలో పాలు పోసి, నాగదేవతలకు కైమోడ్పు లిడి ప్రార్థనలు చేశారు. అలాగే క్షేత్ర సమీపస్థ శ్రీ అక్కపెల్లి రాజేశ్వరాలయంలో నాగుల పంచమి వేడుకలలో భాగంగా, దేవస్థానం ఆధ్వర్యంలో అర్చకులు జన్మంచి శ్రీనివాస్, బూస ప్రవీణ్ కుమార్ లు ప్రత్యేక పూజలు గావించారు. మహిళలు వాహనాలలో, కాలినడకన వెళ్లి పుట్టలో పాలు పోసుకుని, నాగదేవతకు ప్రార్థనలు జరిపారు.

## నేడు బాలానగర్ లో శాంతి పాదయాత్ర



సికింద్రాబాద్ ఆగస్ట్ 09 (ప్రజామంటలు): బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు, హత్యలు, హిందూ ఆలయాల కూల్చివేత ఘటనలను నిరసిస్తూ, అక్కడి హిందూవులకు సంఘీభావంగా శనివారం బాలానగర్ లో శాంతి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు హిందూ వాణి అసోసియేషన్ కన్వీనర్ శ్రీనివాస రెడ్డి, గడ్డమీది రాజు, బీజేపీ నాయకులు శ్రీశైలం, పొట్లకాయల వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం సాయంత్రం 5 గంటలకు ఫిరోజ్ గూడ బస్టాప్ నుంచి ప్రారంభమయ్యే శాంతి పాదయాత్ర బాలానగర్ చౌరస్తా వరకు కొనసాగుతుందని వారు తెలిపారు. శాంతి పాదయాత్రలో ప్రతి ఒక్క హిందువు స్వచ్ఛందంగా పాల్గొని, బంగ్లాదేశ్ లో నరకం అనుభవిస్తున్న హిందువులకు సంఘీభావం తెలపాలని వారు పిలుపు నిచ్చారు.

## సీఎం సారు..
## ఫీజు బకాయిలు మంజూరు చేయండి
## ఫీజులు కట్టలేకపోతున్నాం

### ప్రైవేటు కళాశాల విద్యార్థుల పోస్ట్ కార్డు ఉద్యమం

ధర్మపురి ఆగస్ట్ 09 (ప్రజామంటలు): తమ ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించి తమను ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం పట్టణంలోని శ్రీ చైతన్య, నవోదయ డిగ్రీ కళాశాలల విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డుల ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది. గత రెండు సంవత్సరాల నుండి విద్యార్థులకు చెల్లించాల్సిన ఆర్టీఎఫ్ మరియు ఎంటిఎఫ్ ఫీజులు చెల్లించకపోవడం వలన లక్షలాది మంది పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. రవాణా చార్జీలు మరియు కళాశాలలో పరీక్షల ఫీజులు చెల్లించలేక పలువురు విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యం వల్ల తాము చదువుకు దూరమయ్యే పరిస్థితులు తలెత్తాయని విద్యార్థులు వాపోయారు. రెండు సంవత్సరాలకు సంబంధించినటువంటి ఉపకార వేతనాలు మంజూరు కాకపోవడంతో ప్రైవేటు కళాశాలలు నడపలేని స్థితికి చేరాయనీ తెలిపారు. కళాశాలల్లో పనిచేసే అధ్యాపకులు,సిబ్బంది సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉపకార వేతనాలు సకాలంలో చెల్లించనట్లయితే ఎంతోమంది పేద, గ్రామీణ విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ ఫీజు బకాయిలను విడుదల చేయాలని విద్యార్థులు కోరారు.





# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

## నిర్వహించిన ఆదివాసి నాయక పోడు యూత్

## కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసిన ఆదివాసి నాయకులు

ఇబ్రహీంపట్నం ఆగస్ట్ 09 (ప్రజామంటలు):

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామంలో కొమురం భీం విగ్రహంనికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం బాలరాజు మాట్లాడుతూ.... ప్రపంచ ఆదివాసి దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసి బిడ్డల కోసం కొమురం భీం ప్రాణ త్యాగం చేశారు. కొమురం భీం ఆశయాలను ప్రతి ఒక్క ఆదివాసి యువకులు నాయకులు నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథి మరియు ఇబ్రహీంపట్నం మండల ఆదివాసీ నాయకపోడ్ నాయకులు బిచ్చల గంగారం, వెంద్రాల బాలరాజ్, బిచ్చల గంగాధర్, బిచ్చల భూమేష్, బిచ్చల గణేష్, బానాల గంగాధర్, అనుప మహేష్, గుండల నర్సయ్య, మరియు చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ కార్యాలయంలో క్విట్ ఇండియా దినోత్సవం

## హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్ ఆగస్ట్ 09 (ప్రజామంటలు):

క్విట్ ఇండియా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ....క్విట్ ఇండియా ఉద్యమం, బ్రిటిషు పాలనను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో 1942 లో మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాంబే సమావేశంలో ప్రారంభించిన ఉద్యమం. ఈ ఉద్యమంలో ఆనాటి ఎంతో మంది గొప్ప నాయకులు పౌరులు పాల్గొని స్వాతంత్ర ఉద్యమానికి పునాది వేయడం జరిగింది. ఈ ఉద్యమంలో మహాత్మా గాంధీ తన ప్రసంగంలో "డూ ఆర్ డై" అని పిలుపునివ్వడం జరిగింది. క్విట్ ఇండియా ఉద్యమ చరిత్రను నేటికీ ఈ దేశ ప్రజలు గుర్తించడం వెనక కాంగ్రెస్ పార్టీ ఘన చరిత్ర ఉందని, ఈ సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఎగురవేసి క్విట్ ఇండియా దినోత్సవంలో పాల్గొన్న త్యాగ వీరులను స్మరించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, నాయకులు మాచర్ల ప్రసాద్, మల్యాల సుజిత్ కుమార్, కల్వల రామ్ చందర్, ముస్తాక్ అహ్మద్, పులి ఆంజనేయులు గౌడ్, కొరివి అరుణ్ కుమార్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మడుపు మోహన్, విక్టర్, లింగంపల్లి బాబు, హైమాద్ అలీ, కుర్రపోచయ్య, వెన్నం రజిత రెడ్డి, దన్నసింగ్, కామ్రెడ్డి రాంరెడ్డి, వంగల విద్యాసాగర్, మాలోతు మహాలక్ష్మి, హస్తపురం తిరుమల, మాదాసు శ్రీనివాస్, పర్వత మల్లేశం, హస్తపురం రమేష్ , పోరండ్ల రమేష్, కుంభాల రాజ్ కుమార్, అజీమ్, షబానా మహమ్మద్, షహిన్నా, నెల్లి నరేష్, పెద్ది గారి తిరుపతి, రాచర్ల పద్మ, హనీఫ్, కొట్టే కోల ప్రభాకర్, గంగుల దిలీప్ కుమార్, మంద మహేష్, లైక్, చోటు, కలీం, శిల్పా, జొన్నల రమేష్, చింతల కిషన్, తదితరులు పాల్గొన్నారు.



# విశ్వహిందూ పరిషత్ & బజ్ రంగ్ దళ్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు వినతి పత్రం

గొల్లపల్లి ఆగస్ట్ 09 (ప్రజామంటలు): గొల్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో బంగ్లాదేశ్లో మైనార్టీ హిందువులు, బౌద్ధులపై జిహాదీ శక్తుల చేత జరుగు తున్న దారుణ మరణకాండను నిరసిస్తూ స్థానిక తహ సిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గోరక్ష సహప్రముఖ్ ఆడేపు నరేష్ మాట్లాడుతూ బంగ్లాదేశ్లో రిజర్వేషన్ వ్యతిరేక పోరాటం సాకుతో మొదలైన ఉద్యమం ఎలాంటి సంబంధంలేని అమాయక హిందూ బౌద్ధమతాల ప్రజలను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకొని వారి వ్యాపార సంస్థలను దోచుకోవడం మహిళలపై అత్యాచారాలు చేయటం, స్థానిక నాయకులను సజీవ దహనం చేయడం లాంటి అత్యంత హేయమైన చర్యలకు పాల్పడుతూ దారుణ మరణకాండ సృష్టించి అనేక లక్షల మంది నిరాశ్రయులు అయ్యేలా దాడులు చేస్తున్న జిహాదీ శక్తులపై అంత ర్జాతీయ స్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చేలా చర్యలు తీసు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షుడు, విశ్వహిందూ పరిషత్ మండల్ల అధ్యక్షులు కుంభార్ కార్ అరుణ్.బజ్ రంగ్ దళ్ మండల్ కన్వీనర్, ఎనగందుల రమేష్, విశ్వహిందు పరిషత్ మండల అధ్యక్షులు తిరునహరీ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్, నరసాపురం రవీందర్,కట్ట మహేష్ , తాడూరి శ్రీనివాస్, అన్నారంబట్ల హిమకర్ తిరుపతి, రాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా

## రాష్ట్ర అధ్యక్షులు కొండూరి పరుశురామ్ గౌడ్

ఇబ్రహీంపట్నం ఆగస్ట్ 09 (ప్రజామంటలు):

గీత కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి ఎల్లవేళల కృషి చేస్తానని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండూరి పరుశురాం గౌడ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ విగ్రహాన్ని త్వరలోనే రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నామని ఆయన తెలిపారు. గీత కార్మికులకు వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గీత కార్మికులకు ఐదు ఎకరాల భూమిలేని చోట ప్రభుత్వం చొరవ చూపి ఐదు ఎకరాల భూమి కేటాయించే విధంగా చొరవ తీసుకోవాలని. అంతేకాకుండా గీత కార్మికులకు కళ్ళు తీసుకురావడానికి ప్రభుత్వం నుండి బైకులు కూడా ఇప్పించాలని రాష్ట్ర అధ్యక్షునికి మండల సర్దార్ సర్వాయి పాపన్న అధ్యక్షుడు నేరెళ్ల సుభాష్ గౌడ్ విన్నవించారు. దీంతో స్పందించిన ఆయన ఎక్సేంజ్ శాఖ మంత్రి తోను మాట్లాడి సమస్యలన్నీ పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, ఇబ్రహీంపట్నం సర్దార్ సర్వాయి పాపన్న మండల అధ్యక్షుడు సుభాష్ గౌడ్, మెట్పల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, నీరుల సత్యం గౌడ్, మేర్గం రాజన్న, గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మీ, సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ

గొల్లపెల్లి ఆగస్ట్ 09 (ప్రజామంటలు):

మండలానికి చెందిన 5 లక్షల విలువ గల 5 కళ్యాణ లక్ష్మీ చెక్కులను అర్హులైన లబ్దిదారులకు విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పంపిణీ చేశారు. అనంతరం 48 లక్షల 46 వేల రూపాయల విలువ గల 216 సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అర్హులైన లబ్ధదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి లక్మన్ మాట్లాడుతూ%ౌ%. కళ్యాణ లక్ష్మీ చెక్కులు వచ్చిన ప్రతి లబ్దిదారుడికి శుభాకాంక్షలు తెలుపుతున్నామని, ఈ విడితలో సి.ఎం.ఆర్.ఎఫ్. కల్యాణ లక్ష్మీ చెక్కులు రాని వారు ఎటువంటి బాధపడాల్సిన అవసరం లేదని, గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ కొంత మందికి చెక్కులు రాలేదని, వారికి కూడా చెక్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

# వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలి


## మంత్రి పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి ఆగస్టు 09 (ప్రజామంటలు):

రైతులు రుణమాఫీ అమలు విషయంలో ఆందోళన చెందకూడదని, మన దేశం వ్యవసాయ రంగంపై ఆధారపడిన దేశం అని, యువత నేటి రోజుల్లో ఉద్యోగాలు రావడంలేదని బాధపడవద్దన్నారు. వ్యవసాయ రంగంలో రైతులు వరి, పత్తి పంటల సాగుతోపాటు పంటల మార్పిడి చేసుకుంటూ నూతన పంటల సాగుకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన వ్యవసాయం,వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ....వ్యవసాయ రంగంలో మార్పులకు అనుగుణంగా పంటల మార్పిడి చేయడంతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. యువత ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా వ్యవసాయ రంగంపై వైపు దృష్టి సారిస్తే ఆర్థికంగా వృద్ధి చెందవచ్చన్నారు. వ్యవసాయ రంగ అనుబంధ రంగాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంటల సాగుకు కల్పిస్తున్న పథకాలు రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. కరీంనగర్ జిల్లా హార్టికల్చర్ అధికారి ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు పంటల సాగులో పలు సూచనలు చేస్తూ ఫామ్ ఆయిల్ పంట సాగుతో రైతులకు అధిక దిగుబడులు,ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగులో పంట వేసిన 3 సంవత్సరాలలో పంట చెట్టుకొస్తుందని, పంట సాగుకు ప్రభుత్వం నుంచి రైతులకు ఆర్థిక సహకారం అందిస్తుందని తెలిపారు. ఫామ్ ఆయిల్ పంటసాగుతో పంట ఉత్పత్తితో రైతులు నెలకు రెండుసార్లు డబ్బులు పొందవచ్చని అన్నారు.

# రోడ్డుపైకి మురికి నీరు, పట్టించుకోని అధికారులు



వేలేర్ ఆగస్ట్ 09 (ప్రజామంటలు):

వేలేరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నుంచి 7వ వార్డు వెళ్లే రహదారి పై మురికి నీరు ఆగి ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిన అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. కాలనీవాసులు ఇచ్చిన సమాచారం ప్రకారం రోడ్డుపై మురికి నీరు ఆగడంతో దోమలు విషజరాలు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు అధికారులు పట్టించుకోని సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# జనగామలో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనగామ ఆగస్ట్ 09 (ప్రజామంటలు):
యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం చంపక్ హిల్స్ లో ఉన్న మాతా శిశు ఆరోగ్య హాస్పిటల్ లో మహిళలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత సభ్యత్వాలు కలిగిన ఏకైక సంఘం కేవలం యూత్ కాంగ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి సైనికుల్లాగా పనిచేసేది యూత్ కాంగ్రెస్ నాయకులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సర్వల నర్సింగరావు, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చి రెడ్డి,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, నర్మెట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పిఏసిఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, బడికె కృష్ణ స్వామి, చేర్యాల మాజీ మార్కెట్ చైర్మన్ మాసంపేట రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బాల రాజ్ గౌడ్, మిద్దపాక సిద్ధులు, మోటే శ్రీనివాస్, చారకొండ కృష్ణారెడ్డి, కంసని భాస్కర్ రెడ్డి, బృంగి భాస్కర్ , గురాం బాలరాజు, వెంకట్ రెడ్డి,మచ్చ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజ్ఞాపురం శ్రీధర్, ఉల్లెంగుల మధు, బనుక ప్రభాకర్, మారబోయిన ప్రకాష్, ఖైరగోని రఘు, బత్తుల శ్రీను, ఎద్దు హరీష్, బుర్ర నరేష్, బక్క ప్రవర్ధన్, తోగారు, పృథ్వీ రాజ్, కల్వ నాగ రాజ్, అరవింద్ గౌడ్, పవన్ కుమార్, మహేష్, రాజేష్, శ్రీనివాస్, రాకేష్, రాజు, యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల కాంగ్రెస్ కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలని
## వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో



జనగామ ఆగస్ట్ 09 (ప్రజామంటలు):
జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై విజయ డైరీలో పాలు పోస్తున్న రైతులు, తమకు రావలసిన ఐదు విడతల బిల్లులు చెల్లించడం లేదంటూ ఆందోళన చేశారు. విజయ డైరీ ఎండికి మొరపెట్టుకున్న ఏం చేసుకుంటారో చేసుకోండి, ఎక్కడికి వెళ్తారో అంటూ తలా తక లేని సమాధానం చెప్పారని మండిపడ్డారు.పాల బిల్లులు చెల్లించడం లేదని పలుమార్లు ఎమ్మెల్యేలకు, మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పశు సంవర్ధక శాఖను తన వద్ద ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి 2 సార్లు తీసుకెళ్లిన సమస్య తీర లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పాడి రైతుల పిలుపుమేరకు జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఇదేమి రైతు సంక్షేమ ప్రభుత్వమని విమర్శించారు. బిల్లులు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సాదం రమేష్, వడ్లురి వేంకటాద్రి, గోడిశాల వెంకటయ్య, జి. కుమార్, కాసాని నాగరాజు, కత్తుల రాజు, చొక్కం రాములు, పండుగ రవి, మునిగల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాల విద్యార్థిని పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే

మెట్ పల్లి ఆగస్ట్ 09 (ప్రజామంటలు):
పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో అస్వస్థకు గురై నిజామాబాద్ లోని ప్రుడెన్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మెట్ పల్లి మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన మోక్షిత్ అనే విద్యార్థిని పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మరో విద్యార్థి చికిత్స పొందుతున్న మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన హేమంత్ యాదవ్ విద్యార్థిని స్థానిక మెట్ పల్లి ప్రభుత్వాస్పత్రిలో పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.



శ్రీరామాలయంలో ఎమ్మెల్యే రాజాసింగ్, ఆలయ నిర్వాహకులు

# ఘనంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయ ప్రారంభం ఎమ్మెల్యే రాజాసింగ్ పూజలు

సికింద్రాబాద్ ఆగస్ట్ 09 (ప్రజామంటలు):
న్యూ బోయిగూడ లో ఇటీవల నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఉదయాన్నే వేదపండితుల ఆధ్వర్యంలో హనుమత్, లక్ష్మణ సమేత శ్రీసీతారామచంద్ర స్వాముల వారి విగ్రహాలకు ఆగమ శాస్త్ర ప్రకారం గర్భగుడిలో ప్రాణప్రతిష్ట నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గోషామహాల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్, కార్పొరేటర్లు హేమలత, కొంతం దీపిక లు స్వామివార్లను దర్శించుకొని పూజలు చేశారు. ఈసందర్భంగా వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. అయోధ్యలో శ్రీరామాలయం ప్రారంభించిన రోజే తాము ఇక్కడ రామాలయం నిర్మించాలని సంకల్పించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పవన్ కుమార్ గౌడ్, ఆలయ కమిటీ ప్రతినిధులు సౌరవ్ జైస్వాల్, అశోక్ కుమార్, హేమలత, మురళీమోహన్, గణపతిరావు, క్రాంతికుమార్, ముకేష్ గుప్తా, రాఘవేంద్ర, పంకజ్, బీజేపీ నాయకులు టి.రాజశేఖర్ రెడ్డి, ఎల్లకొండ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.




# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు
## యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జద్ ఆధ్వర్యంలో

జమ్మికుంట ఆగస్ట్ 09 (ప్రజామంటలు): శుక్రవారం జమ్మికుంట పట్టణం గాంధీ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జెండా ఆవిష్కరణ చేసిన యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షులు సజ్జాద్ మొహమ్మద్, అనంతరం ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వై థామస్ కేక్ కట్ చేసి స్వీట్లు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి నటువంటి అనేకమంది యువత అంతా కూడా యూత్ కాంగ్రెస్ చేసినటువంటి ఉద్యమంలో అనేక మంది మహానేత లు ఎందరో తయారై దేశానికి అందించిన యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులుగా దేశానికి సేవ చేసిన సుభాష్ చంద్రబోస్ గారు ,భగత్ సింగ్ గారు దేశ సేవలో అనేక మందిని అందించిన యూత్ కాంగ్రెస్ లో నేడు మేము పనిచేయడం చాలా గర్వాంగా ఉంది, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత పైన తీసుకున్నటువంటి నిర్ణయాలను తూచా తప్పకుండా అమలు పరచడంలో యూత్ కాంగ్రెస్ ముందు ఉంటుందని అదేవిధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ద్వారా వారు ఏ విధంగా ప్రభుత్వ ఉద్యోగాలకు ఏ విధంగా ప్రిపేర్ కావాలో దిశా నిర్దేశం సూచించినటువంటి ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మాట తప్పని కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గం కార్యనిర్వాహక అధ్యక్షులు సజ్జద్ మొహమ్మద్, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వై థామస్, కల్లపల్లి వినోద్, పార్లపల్లి నాగరాజు, రోమాల రాజ్ కుమార్, జపానియా, శ్యామ్, వోల్లాల రాజేష్, గొడుగు మానస, గాలిబు నరేష్, పంజాల అజయ్, ఫయాజ్ మహమ్మద్, సాగర్, సోహెల్, అరుణ్, దాసరపు రాకేష్ , రామకృష్ణ, వెంకటేష్, మోహన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, వడ్లూరి అరుణ్, సల్లు బాబా, అంజి, పెద్ది శివ, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బయన్న బోడు మీద శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి గుడికి శంకుస్థాపన
## శ్రీ ముఖ్యనాథ స్వామి దేవస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో భూమి పూజ

ధర్మసాగర్ ఆగస్ట్ 09 (ప్రజామంటలు):
ముప్పారం శ్రీ ముఖ్యనాథస్వామి వారి పునః ప్రాణ ప్రతిష్ట తరువాత బయన్న బోడు మీద స్వయంభూగా వెలసిన ముప్పారం, శ్రీ బద్ది పోచమ్మ అమ్మ వారి దేవాలయం నిర్మాణం కోసం గ్రామ ప్రజలు అందరు కలిసి శ్రీ ముఖ్యనాథస్వామి దేవస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ రోజు భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర మాట్లాడుతూ.... ఈ ఆలయం కొంకాల వెంకట సత్తేమ్మ-మోహన్ రెడ్డి దంపతుల జ్ఞాపకార్థం వారి రెండవ కుమారుడు ఎన్.ఆర్.ఐ. కొంకాల శ్రీధర్ రెడ్డి నిర్మాణం చేపట్టారు అని వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆలయ నిర్మాణం పూర్తి అవగానే వెంటనే బద్ది పోచమ్మ తల్లి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ముప్పారం గ్రామం మరో వేములవాడగా అభివృద్ధి చెందాలని గ్రామ ప్రజలు అందరూ సంతోషం వ్యక్తపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ శివసాని ప్రవీణ్ మాజీ సర్పంచ్ లు గడ్డం రాజయ్య, గై కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీలు విజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భాద్యులు ఎవ్వరైనా వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 09 (ప్రజామంటలు):
కోరుట్ల నియోజకవర్గంలోని పెద్దపూర్ గ్రామంలోని హాస్టల్ లో ఇటీవల 3గురు విధ్యార్థులు అస్వస్థత గురై కడుపు నొప్పితో బాధబడుతూ అందులో ఒక విద్యార్థి మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,జువ్వాడి కృష్ణ రావు,జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా ఆర్ డిఓ, జిల్లా డి యం యచ్ ఓ తో కలిసి పెద్దాపూర్ వసతి గృహాన్ని పరిశీలించారు. హాస్టల్లోని గదులను, వంట గదిని పరిశీలించి విద్యార్థులతో, ఇన్చార్జి ప్రిన్సిపతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగిత్యాల జిల్లా సివిల్ హాస్పిటల్లో ఉన్న విద్యార్థి పార్థివ దేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పెద్దపూర్ వసతి గృహంలో 3గురు విధ్యార్థులు అస్వస్థతకు గురై కడుపు నొప్పితో ఒక విద్యార్థి మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని, విషయం తెలిసిన వెంటనే తాను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జిల్లా అధికారులతో కలిసి హాస్టల్ నీ సందర్శించి,విద్యార్థులు, ఇన్చార్జి ప్రిన్సిపల్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని,ఇట్టి ఘటనపైన పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదికను అందించాలని అధికారులను అదేశిస్తున్నమని,భాద్యులు ఎవ్వరైనా వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే ఎప్పుడు గురుకుల హాస్టల్లో ఉన్న విద్యార్థుల గురించి,వారి వసతుల గురించి అసెంబ్లీలో కనీసం ప్రస్తావించలేదని,మేము విధ్యార్థులకు మెస్ బిల్లులు చెల్లించాలని అసెంబ్లీలో అడగటం జరిగిందని, ఏది ఏదైనప్పటికీ ఇది రాజకీయ కోణంలో చూడాల్సిన విషయం కాదని, విద్యార్థుల భవిష్యత్తుకు సంబందించిన విషయం కాబట్టి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి వారి దృష్టికి తీసు కళ్తామని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల వసతి విషయంలో ఎలాంటి రాజీపడే ప్రసక్తి ఉండదని, తాత్కాలిక ప్రతిపాదికను ఈ వసతి గృహంలో అవసరమైన మౌలిక వసతులు అందించాలని ఆదేశించడం జరిగిందని, విద్యార్థుల తల్లిండ్రులు ఎటువంటి అధైర్య పడాల్సిన అవసరం లేదని, మీ పిల్లలకు అన్ని విధాలా అండగా మేము ఉంటామని, ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల కార్యాలయాలకు శంఖుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



## హాజరైన భూదాత వారసులు - హర్షం వ్యక్తం చేసిన మండల వాసులు

బుగ్గారం ఆగస్ట్ 09 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని నడి బొడ్డున గల గడి ప్రదేశంలో భూదాత వారసుల సమక్షంలో మండల తహసీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల భవన నిర్మాణా లకు శుక్రవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంఖు స్థాపన చేశారు. రూ. 2.50 కోట్ల నిధులతో నిర్మించనున్న ఈ కార్యాలయా లను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను ఆయన కోరారు. గ్రామస్తుల కోరిక మేరకు గతంలోనే ఈ భూమిని దానం చేసిన కీ.శే. గూడూరి వీర వెంకట సదాశివ రావు పేరుతో నే ఈ భవనాలకు నామ కరణం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ జిల్లా ఇంజనీరింగ్ అధికారి యం. ఎ. రహమాన్, డిప్యూటి ఇఇ కంటే గోపాల్, ఎ.ఇ. సయ్యద్ ముఖరం, స్థానిక తహసీల్దార్ మాజిద్, మహమ్మద్ అబ్దుల్, ఎంపిడివో శ్రీనివాస్, ఎంపీఓ అఫ్జల్, ఆర్. ఐ. బాపు రెడ్డి, కొండపల్లి సంతోష్ రావు, మాజీ సర్పంచ్ మసర్తి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగునూరి చిన్న రామగౌడ్, నర్సగౌడ్, ఎండిసి కన్వీనర్ చుక్క గంగారెడ్డి, వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, నాయకులు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఎస్సై శ్రీదర్ రెడ్డి ఆధ్వర్యం లో తన పోలీస్ సిబ్బందితో తగు బందో బస్తు, భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ సంద ర్భంగా భూదాత వారసుడైన గూడూరి వీర రంగారావు ను, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో మండల ప్రజలు, బుగ్గారం వాసులు, విడిసి, ఎండిసి కార్యవర్గం, కుల సంఘాల వారు, అభిమానులు ఘనంగా సత్కరించారు.



# మా నాన్న గతంలోనే ఈ గడి భూమి దానం చేశారు

### సదా శివరావు ఆశయాలను నెరవేర్చడం మా బాధ్యత

### భూదాత వారసులు గూడూరి వీర రంగారావు

బుగ్గారం ఆగస్ట్ 09 (ప్రజామంటలు): మా నాన్న గారైన గూడూరి వీర సదా శివ రావు సర్ దేశ్ ముఖ్ గతంలోనే బుగ్గారం అభివృద్ధి కోసం గడి స్థలాన్ని దానం చేశారని ఆయన వారసులు గూడూరి వీర రంగారావు తెలిపారు. శుక్రవారం ఆయన బుగ్గారం మండల కార్యాలయాల నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో మండల తహసీల్దార్, ఎంపిపి కార్యాలయాల భవన నిర్మాణాలకు స్వయంగా ఆయన కొబ్బరి కాయ కొట్టి ప్రభుత్వ విప్ చే శంఖు స్థాపన చేయించారు. ఈ సందర్భంగా గూడూరి వీర రంగారావు మాట్లాడుతూ మానాన్న గారి కలలు, ఆశయాలు నెరవేర్చే విధంగా ఈ రోజు ఆయన దానం చేసిన ఈ స్థలంలో ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలకు శంఖుస్థాపన జరుగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. బుగ్గారం ప్రజలకు మా నాన్న గతంలోనే పలు సార్లు మాట ఇచ్చి ఈ భూమిని దానం చేయడం జరిగిందని వివరించారు. ఆయన భూదానం చేయడం మాకు కూడా ఎంతో గర్వంగా ఉందన్నారు. మా తండ్రి మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం మా బాధ్యతగా భావిస్తున్నామని రంగారావు పేర్కొన్నారు. ఈ గ్రామస్తులు, మండల వాసులు మా నాన్న ఇచ్చిన ఇంత మంచి భూమిని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యాలయాలకు మా నాన్న పేరుతో నామకరణం చేస్తామని మీరంతా ముక్త కంఠంతో చెప్పడం నాకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. బుగ్గారం విడిసి, ఎండీసి, కుల సంఘాల ఆధ్వర్యంలో భూదాత వారసుడు గూడూరి వీర రంగారావు ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆయనకు గ్రామస్తులు, మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తూ... అందరూ కలిసి అభినందించారు. కృతజ్ఞతలు తెలియజేశారు.



## మున్సిపల్ రెవెన్యూ అధికారి ఇంట్లో 3 కోట్ల ఆస్తులు, 3 కోట్ల నగదు పట్టివేత

నిజామాబాద్ ఆగస్ట్ 09 (ప్రజామంటలు): నిజామాబాద్ నగర మున్సిపల్ కార్యాలయంలో బయటపడ్డ అవినీతి తిమింగలం.ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణలపై రెవిన్యూ ఆఫీసర్ నరేందర్ ఇంట్లో ఈరోజు ఉదయం నుంచి కొనసాగిన ఏసీబీ సోదాలు. భారీగా నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తులు స్వాధీనం. నరేందర్ ఇంటితో పాటు కార్యాలయం, బంధువుల ఇంట్లో కూడా అధికారుల తనిఖీలు. ఏసీబీ సోదాల్లో పట్టుబడ్డ రూ. 2,93,81,000 నగదు. నరేందర్ బ్యాంకు ఖాతాల్లో రూ. 1,10,00000 గుర్తింపు. 6 కేజీల బంగారు ఆభరణాలు, 17 స్థిరాస్తుల గుర్తింపు. మొత్తం 6 కోట్ల 7 లక్షల విలువగల ఆస్తులను గుర్తించిన ఏసీబీ.

## ఇందుర్తిలో నూతన గణేష్ మండపానికి భూమిపూజ

చిగురుమామిడి ఆగస్ట్ 09 (ప్రజామంటలు): చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో అంగడి బజార్లో యువసేన యూత్ ఆధ్వర్యంలో నూతన గణేష్ మండపాన్ని నిర్మించడానికి భూమి పూజ వేద పండితులతో అధ్యక్షుడు గాదే రఘునాథరెడ్డి గౌరవ అధ్యక్షులు కాంతల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన గణేష్ మండపానికి భూమి పూజ స్థానిక నాయకులతో కలిసి పూజ నిర్వహించి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. గత 30 సంవత్సరాలుగా యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వచ్చే నెల 7వ తేదీ నుండి ప్రారంభమయ్యే వినాయక చవితి పండగను పురస్కరించుకొని నూతన గణేష్ మండపం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరారు. నూతనంగా నిర్మిస్తున్న గణేష్ మండపానికి దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి అందే స్వామి పంచాయతీ కార్యదర్శి ఈనుకొండ వెంకటరమణారెడ్డి నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి అందే చిన్నస్వామి చింతపూల నరేందర్ డాక్టర్ రాజేందర్ సాంబమూర్తి యూత్ సభ్యులు బంధేల శ్రీను పున్నం సంపత్ క%శీ%తాల తిరుపతిరెడ్డి, సోన్నాయిల భరత్ కంది మల్లారెడ్డి, శ్రీధర్, సంతోష్, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభించిన వొడితల ప్రణవ్

### ఎలక్ట్రిక్ బైక్ ల వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చు

### రానున్న రోజుల్లో మన ప్రాంతంలో బైక్ ఫ్యాక్టరీ నెలకొల్పే అవకాశం

### హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్

జమ్మికుంట ఆగస్ట్ 09 (ప్రజామంటలు): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో %జీూ-జు%- బైక్స్ ఈవి నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ బైక్ షోరూంను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ శుక్రవారం తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బైక్ ల వాడకం వల్ల అతి ప్రమాదకరమైన కాలుష్యాన్ని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ్ళ ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని... అందువల్ల వాహనదారులు ఎలక్ట్రిక్ బైక్ ల వైపు దృష్టి సారించవలసిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ బైకులను విరివిగా ప్రతి ఒక్కరు వాడినట్లయితే పెట్రోల్ డీజిల్ వంటి ఇబ్బందులు ఉండబోవని అలాగే ప్రతి ఒక్కరూ కాలుష్యాన్ని నియంత్రించడానికి దోహద పడినట్లు అవుతుందని ప్రణవ్ అన్నారు. రానున్న రోజులలో హుజురాబాద్ ప్రాంతంలోనే ఎలక్ట్రిక్ బైక్ లను తయారు చేసే ఫ్యాక్టరీని నెలకొల్పే అవకాశం ఉన్నట్లు షోరూం నిర్వాహకులు తనకు చెప్పడం జరిగిందని... ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే మన ప్రాంతానికి చెందిన ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభించడానికి ఆస్కారం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక్క హుజురాబాద్ ప్రాంతంలోనే ఎలక్ట్రిక్ బైక్ లకు సంబంధించిన ఎనిమిది డీలర్ షిప్ లు ఈ ప్రాంతానికే ఇవ్వబోతున్నట్లు నిర్వాహకులు తెలపడం ఆనందదాయకంగా ఉందని... ప్రస్తుతానికి 8 మోడల్స్ అందుబాటులో ఉన్నట్లు వారు చెప్పారని ఆసక్తికరమైన విషయం ఏమిటంటే నూతన టెక్నాలజీతో రూపొందించబడిన ఈ ఎలక్ట్రి క్ బైకులను ఒకే ఒక చార్జింగ్ తో రికార్డు స్థాయిలో 300 కిలోమీటర్ల వరకు ప్రయాణించే అవకాశం ఉండడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు. మన హుజరాబాద్ కు సమీపంలోనే ఉన్నటువంటి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఈ షో రూమ్ కు సంబంధించిన హెడ్ ఆఫీస్ ను నెలకొల్పడం వల్ల అందరికీ ఉపయోగపడుతుందని ప్రణవ్ పేర్కొన్నారు తన చేతుల మీదుగా ఈ షో రూమ్ లో ప్రారంభింప చేయడం పట్ల ప్రోప్రైటర్లు జానీ, శంకర్, తిరుపతి తదితరులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. జమ్మికుంటలో నెలకొల్పిన ఎలక్ట్రిక్ బైక్ షోరూంను సందర్శించి అందుబాటులో ఉన్న ఎనిమిది మోడల్స్ లలో తమకు నచ్చిన వాటిని కొనుగోలు చేయడానికి ముందుకు రావలసిందిగా ప్రణవ్ పిలుపునిచ్చారు.సందర్భంగా ఎలక్ట్రికల్ స్కూటీ నడిపిన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.






## గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యానికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల ఆగస్ట్ 09 (ప్రజామంటలు): ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారిని కలిసిన జగిత్యాల పట్టణ 16వ వార్డు కౌన్సిలర్ కూతురు రాజేష్, వార్డు ప్రజలు. రాబోయే గణేష్ నవ రాత్రుల సందర్భంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం మరియు రహదారుల్లో గుంతలను పూడ్చుడానికి చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.



జనగామ జిల్లా బాలాజీనగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నాగుల పంచమి వేడుకలు..